నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

చర్చ తెలంగాణ దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 23 సంచిక : 10

గురువారం, అక్టోబర్ 02, 2025 , పేజీలు - 12 వెల: 2/-





**పాఠకులకు, శ్రేయోభిలాషులకు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 3-10-2025) సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం..

- యాజమాన్యం

## జూబ్లీహిల్స్ ఎన్నికపై

# సిఎం రేవంత్ కసరత్తు

- సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం



**హైదరాబాద్,అక్టోబర్1:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల




ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. మిగతా2లో...

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం**

**ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు**




2లో

## ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..

# ఒక నిర్మాణాత్మక శక్తి

- నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే...
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా2లో...



## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

**3 శాతం డిఏ పెంపునకు కేబినేట్ ఆమోదం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ మిగతా2లో...

## డ్రైడే నాడే

# విజయదశమి..!



పూజలు చేసి, దసరా రోజు తమ ఇష్టమైన వంటకాలు చేసుకుని, మద్యం సేవించి సంబరపడే తెలంగాణ ప్రజలు ఈ ఏడాది మాత్రం ఉసూరుమంటున్నారు. అందుకు కారణం దసరా పండుగ రోజే డ్రైడే (గాంధీ జయంతి) కావడం.

**- వైన్ షాపుల వద్ద వెలసిన బ్యానర్లు..**

విజయదశమి రోజే డ్రైడే ఉండటంతో కొందరు వైన్ షాపుల యజమానులు తమ షాపుల ఎదుట బ్యానర్లు ఏర్పాటు చేశారు. అక్టోబర్ 2వ తేదీన గాంధీ

**ఉసూరుమంటున్న మద్యం ప్రియులు?**

**ఇప్పటికే వైన్‌షాపుల ఎదుట బ్యానర్ల ఏర్పాటు**

**అదనపు స్టాక్ విక్రయానికి ప్రయత్నాలు**

**బెల్ట్‌షాపులు ఉండగా బెంగెందుకంటున్న మందుబాబులు**

**మాంసం దుకాణాలపైనా తీవ్ర ప్రభావం..!!**


**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** హిందువులు తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచి, 10వ రోజు విజయ దశమి పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ముఖ్యంగా తెలంగాణలో విజయదశమి పండుగ వచ్చిందంటే సంబురాలు అంబరాన్నంటుతాయి. ఆరోజు ఆయుధ పూజ, వాహనాలకు పూజలు, ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక అనేక ప్రాంతాల్లో కార్మికులు, కర్షకులు తమ ఇష్టదైవమైన అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని మేకలు, కోళ్లను బలి ఇస్తారు. ఇక దసరా పండుగ రోజు ఇంట్లో ముక్క, చుక్క లేకుండా తెలంగాణ ప్రజలు పండుగ జరుపుకోరనేది జగమెరిగిన సత్యం. ప్రతీ ఏడాది అంగరంగ వైభవంగా అమ్మవారికి




జయంతి సందర్భంగా మద్యం షాపులు తెరువబడవు అని పేర్కొంటూ బ్యానర్లు ఏర్పాటు చేసి ముందుగానే మద్యం కొనుగోలు చేసుకోవాలంటూ మద్యంప్రియులకు హింట్‌లు ఇచ్చారు. ఇక పండుగ సీజన్‌కు అనుగుణంగా దుకాణదారులు అదనపు స్టాక్‌ను తమ వైన్ షాపుల్లో సిద్ధం చేశారు. డ్రైడే రోజు ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులకు సీల్ వేయనుండటంతో ముందు రోజు నాటికే తమ వద్ద ఉన్న స్టాక్‌ను ఖాళీ చేయించే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. దీనిలో భాగంగా బెల్టుషాపులకు మద్యం బాటిళ్లను తరలించినట్లు మిగతా2లో...

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్




**కరీంనగర్,అక్టోబర్1:** కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా2లో...

# పటాస్... మటాష్..!

- ఇళ్లలో నిల్వ చేస్తున్న బాణాసంచా
- అనుమతులకు మించి 'భారీ' నిల్వలు
- రానున్న దీపావళికి ముందుగానే సరుకు దిగుమతి
- భయాందోళనకు గురవుతున్న చుట్టుపక్కల ప్రజలు

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఒకప్పుడు దీపావళికి పేల్చే బాణాసంచా... ఇప్పుడు ఏ శుభకార్యమైనా, ఊరేగింపు అయినా బాణాసంచా కూడా అందులో భాగం అయిపోయింది. దీంతో నిత్యం విక్రయాలు చేసేందుకు హోల్‌సేల్ దుకాణాలు కూడా వెలిశాయి. ఇక పెళ్లి ఊరేగింపులు అయినా, సినిమా రిలీజ్‌లు అయినా, రాజకీయ పార్టీల ప్రదర్శనలైనా, క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా గెలిచినప్పుడు... ఇలా సందర్భం ఏదైనా టపాసుల మోత మోగిపోతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో హోల్‌సేల్ ధరలకే విక్రయాలంటూ కొందరు వ్యాపారస్తులు ఎక్కువ సంఖ్యలో లక్షల రూపాయల విలువ చేసే బాణాసంచా దిగుమతి చేసుకుంటున్నారు. అయితే ఈ నిల్వలు ఇళ్ల మధ్యలో చేయడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతీ యేడాది దీపావళి వస్తుందనగా శివకాశీ వంటి బాణాసంచా తయారీ ప్రాంతాల్లో మరియు పలు గోడౌన్లలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగి బాణాసంచాతోపాటు పలువురు కార్మికులు, సమీప ఇళ్లలోని ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఊరికి దూరంగా గోడౌన్‌లు ఏర్పాటు చేసుకుని బాణాసంచా నిల్వ ఉంచుకోవడంతోపాటు అందుకు అనుగుణంగా రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు వ్యాపారస్తులకు



సూచిస్తుంటారు. కాని వ్యాపారస్తులు మాత్రం అందుకు విరుద్ధంగా కిరాణా షాపులు, ఇళ్లల్లోనే ఈ బాణాసంచాను నిల్వచేస్తుండటం గమనార్హం.

**- అనుమతులకు మించి నిల్వలు..?** ఇదిలా ఉండగా బాణాసంచా నిల్వ చేసుకునేందుకు సంబందిత అధికారుల వద్ద అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే అధికారులు అన్ని రకాలుగా తనిఖీలు నిర్వహించిన అనంతరం దరఖాస్తు చేసుకున్న వ్యాపారస్తులకు అనుమతులు జారీ చేస్తారు. కాని ఒక్కసారి అనుమతులు వచ్చిన తరువాత సంబంధిత బాణాసంచా వ్యాపారస్తులు మాత్రం అనుమతులకు మించి బాణాసంచా తీసుకువచ్చి నిల్వ చేసుకుంటున్నారు. ఉదాహరణకు ఒక వ్యాపారికి 500 కిలోల బాణాసంచా నిల్వకు అనుమతులు ఇస్తే, ఆ యొక్క అనుమతులను అడ్డుపెట్టుకుని సంబంధిత వ్యాపారి వేల కిలోల టపాసులను తీసుకువచ్చి నిల్వ చేసుకుంటున్నాడు. అంతేకాకుండా లైసెన్స్ లేని, అనుమతులు లేని జువ్వలు, అవుట్‌లు, సిసింద్రీలు వంటి టపాసులను సైతం విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అధిక నిల్వలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జరగకూడని నష్టం ఏదైనా జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి, ఇళ్ల మధ్యలో, అధిక సంఖ్యలో బాణాసంచా నిల్వ చేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

(మొదటి పేజీ తరువాయి)

ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ధి పొందనున్నారు.ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిప్లలె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా – రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లా – నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయను ంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ–ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దింపుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహ త్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గింద ని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండే ళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) కన్నుమూత

**/హైదరాబాద్,అక్టోబర్1:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కొద్దిసే పటి క్రితం ఏఐజీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. ఎల్లుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయి.ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పనిచేసిన పనిచేసారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

**/హైదరాబాద్,అక్టోబర్1:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
# ఒక నిర్మాణాత్మక శక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చోరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపా టి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని,



బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సమర్ధంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

**/హైదరాబాద్,అక్టోబర్1:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించు కుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## డ్రైడే నాడే విజయదశమి..!

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఇక ఈ విషయం ఎక్సైజ్ అధికారుల దృష్టిలో ఉన్నప్పటికీ దసరా పండుగ రోజు తెలంగాణ సాంప్రదాయం ప్రకారం మద్యం తప్పనిసరి కావడంతో వారు సైతం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

**- బెల్ట్‌షాపులు ఉండగా బెంగెందుకంటున్న మందుబాబులు**


డ్రైడే కారణంగా వైన్స్, బార్ షాపులు దసరా పండుగ రోజు మూతపడుతున్నప్పటికీ బెల్టుషాపులు ఉన్నాయని మందుబాబులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొంత మంది ముందుగానే వైన్ షాపుల నుంచి మందుబాటిళ్లు కొనుగోలుచేసి ఇంట్లో సిద్ధం చేసుకోగా, మరికొందరు బెల్టుషాపులపై ఆధారపడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధానంగా ఇల్లందు, కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ, సారపాక వంటి కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల్లో బెల్టుషాపుల్లో పండుగరోజు మద్యం ఏరులై పారే అవకాశం ఉంది. అయితే బెల్టు షాపుల్లో రేట్లు ఎక్కువగా ఉంటున్నాయని, వీటిని నియంత్రించే వారు లేకపోవడంతో మద్యం ప్రియుల జేబులు గుల్ల చేసుకునే పరిస్థితి ఉంది.

**- మాంసం దుకాణాలపైనా తీవ్ర ప్రభావం..!!**

గాంధీ జయంతి నాడు దసరా పండుగ రావడంతో ఆ ప్రభావం మాంసం దుకాణాలపై అధికం గా పడే అవకాశం లేకపోలేదు. మాంసం విక్రయ దుకాణాలు పూర్తిగా మూసి వేయాలని జిల్లా వ్యాప్తంగా అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో మాంసం విక్రేతలు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారు. గ్రామా లు, కాలనీల్లో కొందరు గ్రూపులుగా ఏర్పడి మేకలు, గొర్రెలు కొనుగోలు చేసి, వాటిని ఇంటి వద్దనే కట్ చేయించి పోగులు వేసి తీసుకోవాలని చూస్తున్నారు. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉసిరికాయ పల్లి కోట మైసమ్మ జాతర, పాల్వంచ పెద్దమ్మ గుడి వద్ద ప్రతి ఏడాది దసరా పండుగ రోజు వేలాది మేకలు, కోళ్లను బలి ఇస్తారు. మరి ఇక్కడ పరిస్థితి ఏమిటనేది ఇంకా భక్తులకు అర్థం కాని పరిస్థితి ఉంది. కొందరు అమ్మ వారికి ముక్కులు చెల్లించుకోవడానికి జీవాలను బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది.. దీనికి తోడు అక్టోబ ర్ రెండో తేదీ గాంధీ జయంతి రావడంతో అమ్మవారి వద్ద మొక్కులు చెల్లించి జీవాలను బలి ఇస్తారా.. లేదా వాయిదా వేస్తారా.. అన్నది వేచి చూడాల్సిందే.

# డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

- కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5–6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్–రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటిం చారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించ లేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండు సార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
గురువారం,
అక్టోబర్ 02, 2025


# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**- తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**చర్చ : నల్గొండ**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ (విజయదశమి) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఆయన చెప్పారు . శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం , పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.ప్రజలందరు సుఖసంతోషాలతో దసరా పండుగ ఘనంగా జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# అశోక్ గౌడ్ కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా లీగల్ సెల్ బాధ్యులు.



**చర్చ :- కరీంనగర్**
స్థానిక మంకమ్మతోట లోనీ టిపిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నివాసానికి బుధవారం డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, వైస్ ప్రెసిడెంట్ కొత్త నర్సింహా రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంజాల కుమార స్వామి కలిసి ముందస్తు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో అశోక్ గౌడ్ ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామన్నారు.

# రక్తదాత శేఖర్‌ని సత్కరించిన లయన్స్ క్లబ్



జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ మేకల శేఖర్‌ను కొత్తగూడెం లయన్స్ క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు సత్కరించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో కోనేరు మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న 28 మందికి శేఖర్ రక్తదానం చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు శేఖర్ స్ఫూర్తితో రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లగడపాటి రమేష్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ వేవస్థాపక అధ్యక్షుడు బాలు, కూరపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**చర్చ, ఖమ్మం:** చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే పండుగ విజయదశమి అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కుటుంబాల్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐపీకేఎంఎస్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా సారా కిషోర్, కార్యదర్శిగా గంట శ్రీనివాస్ నియామకం**




**చర్చ, సత్తుపల్లి:** ఏఐపీకేఎంఎస్ కల్లూరు డివిజన్ నూతన అధ్యక్షులుగా సారా కిషోర్, కార్యదర్శిగా గంటా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవనంలో మంగళవారం కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డివిజన్ ఉపాధ్యక్షులుగా కుంటా కృష్ణ, సహాయ కార్యదర్శిగా బైట సురేష్, కోశాధికారిగా గడ్డం వెంకన్నతోపాటు మరో నలుగురితో నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ కార్మికులకు జీవన భృతి నెలకు రూ.1000 ఇస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి కూలీగా రూ.600 ఇవ్వాలని, జాబ్ కార్డులు వ్యవసాయ కార్మికులకు అందించాలని మహాసభలలో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేచర్ల యూత్ ఆధ్వర్యంలో ఏఎంసీ ఛైర్మన్‌కు సన్మానం



**చర్చ, వైరా:**
వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొళ్ల గంగారావును రేచర్ల యూత్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గంగారావును కలిసి సత్కరించిన వారిలో సైదులు, రేచర్ల వెంకటేష్, రేచర్ల సతీష్ బాబు, రేచర్ల వెంకటేశ్వరరావు, రేచర్ల శ్రీకాంత్, రేచర్ల నవీన్, రేచర్ల తేజ, తోట సైదులు ఉన్నారు.


# గ్లెనెగల్స్ హాస్పిటల్స్ లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

# 154 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ మార్కండేయులు









ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ లోని గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్స్ లో ఉచిత మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ మార్కండేయులు 154 వ సారి రక్త దానం చేయడంతో పాటు తన తో కలిసి పనిచేసే వైద్య బృంద మిత్రులను రక్తదానానికి ప్రోత్సహించడం జరిగినది.మార్కండేయులు గారి ప్రోత్సాహంతో వైద్య బృందం మరియు ఇతర ఉద్యోగులు కూడా ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ రక్తదానం చేసి అత్యవసర సమయాల్లో ఎంతోమంది ప్రాణాలు కాపాడే మహాదానం అని అభిప్రాయపడ్డారు అలాగే రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు కూడా శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, రక్తదానం ఎవరు చేయొచ్చు ? 18 నుంచి 65 ఏళ్ల వారెవరైనా రక్తదానం చేయొచ్చు.బరువు 45 కిలోల కన్నా తక్కువ ఉండకూడదు. వైరల్, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వంటివి ఉండకూడదు. రక్తం ఇచ్చే ముందు రోజు మద్యం తాగకూడదు. ఏవైనా టీకాలు వేయించుకుని ఉంటే, నాలుగు వారాల తర్వాతే రక్తదానం చేయాలి. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ జబ్బులు, మధుమేహం వంటివి ఉన్నవారు రక్తదానం చేయొద్దు. పచ్చబొట్టు వేయించుకోవడం, చెవులు కుట్టించుకోవడం వంటివి చేస్తే, ఆరు నెలల వరకు రక్తదానం చెయ్యొద్దు. గర్భస్రావమైన ఆరు నెలల వరకు రక్తం ఇవ్వద్దు అందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కండేయలతో పాటు గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్స్ సి ఓ డాక్టర్ కరుణాకర్ రెడ్డి డాక్టర్ సుదీర్ ప్రసాద్ డాక్టర్ మురళీశ్వర్ డాక్టర్ శ్రీనివాస చారి మరియు స్టాఫ్ అందరు పాల్గొని రక్త దానం చేయడం జరిగింది.

# స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సంసిద్ధం కావాలి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**



**చర్చ, సత్తుపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పాత సెంటర్ నందు గల క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం సత్తుపల్లి రూరల్ మండల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించాలని, గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు



మాజీ జడ్పిటిసి కూసంపూడి రామారావు, దొడ్డ శంకర్ రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బొడ్డు శివ బాబు, వాసిరెడ్డి, నాగయ్య, నాగబత్తిని చంటి, క్యామ శ్యాంసన్, మోటపూతుల నాగేశ్వరరావు, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, కొప్పుల అప్పారావు, కొడిమెళ్ళ అప్పారావు, పురుషోత్తం, వాడే కృష్ణారావు, మోదుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనజిల్లా లో రాజకీయ మోసం

**- జెడ్ పి చైర్మన్ జనరల్ చేయటం దుర్మార్గం**

**కొత్తగూడెం: సెప్టెంబర్ 1(చర్చ):** గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం చైర్మన్ పదవి రిజర్వేషన్ జనరల్ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆధార్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు ధ్వజ జమెత్తారు గిరిజన జిల్లాలో రాజకీయ మోసం తగదని ఆయన ఎద్దేవ చేశారు దాదాపు 80శాతం ఎస్టీ జనాభా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జెడ్పీ చైర్మన్ పదవి గిరిజనులకు కాకుండా చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నా రు కరకగూడెం జెడ్ పి టీ సి గిరిజనులకు కాకుండా చేయటం జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టకపోవడం పట్ల అగ్రవర్ణాల ఆదిపత్య ధోరణి తేటతెల్లమయిందని ఆయన ధ్వజమెత్తారు ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు తయారు చేశారో ,జిల్లా కలెక్టర్ కమిషనర్ ప్రజలకు తేడా తెలియడం చేయాలని ఆయన కోరారు .లంబాడీలు గా జరుపుతున్న బంజారాఉద్యమం కంటే ఇది చాలా డేంజర్ గా ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు ఈ దుచ్చెర్యపై కోర్టు కేస్ వేస్తామని,లేకపోతే ఇంకా చాలా దారుణాలు చూడవలసి వస్తుందన్నారుషెడ్యూల్ ఏరియాలో, జడ్పీటిసి



,ఎంపీ టీ సి, సర్పంచ్, వార్డు మెంబర్స్ లలో జనరల్ కేటగిరిని ప్రభుత్వం రద్దు చేయాలని. ఆదివాసి సంఘాలు గా డిమాండ్ చేస్తున్నామన్నాడు. షెడ్యూల్ ఏరియాలో జనాభా ప్రతిపాదిక అంటే, 1951 సెన్సెస్ కుల జనగణను పరిగణ లోకి తీసుకో వాలి, షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతర ఓటు బ్యాంకు కోసం ప్రస్తుత జనాభాను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్ పెట్టకూడదని, జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆలోచన చేయాలన్నారు."షెడ్యూల్ ఏరియాలో 1970 తర్వాత నిషేధించబడిన గిరిజనేతరులకు ఏజెన్సీ గిరిజన హక్కులు వర్తించవు" అని భారత రాజ్యాంగంలో ఉన్న విషయాన్ని ఆదివాసీ కుటుంబాలు గ్రహించి,ఎన్నికలను బహిష్కరిస్తున్నామని పీసా తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. హైకోర్టులో కేసు నమోదు చేసి, షెడ్యూల్ ఏరియాలో గిరిజన ఆదివాసీ రిజర్వేషన్ కాపాడుకుందామని గిరిజన కుటుంబాలకు పిలుపు నిచ్చారుఅగ్రకుల పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, భాజపా పార్టీలు అధికా రంలో ఉన్నంతవరకు మన ఏజెన్సీ ఏరియాలో 80% శాతం ఎస్టీ జనాభా కలిగి ఉన్న మన జిల్లాలో జెడ్పీ చైర్మన్ పదవి ఆదివాసీల కు రాకుండా చేశారు, చేస్తున్నారన్నారు. ఎస్టీ ఆదివాసీ రిజర్వేషన్లు ఉన్న జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు జనరల్ గా మార్చటం ఎంత దారణమైన చర్యలో ఆదివాసీలంతా గుర్తించాలన్నారు. ఇంకెంతకాలం ఈ బానిస బతుకులు , మార్పుకు ఆదివాసి నాయకులంత మేలుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు

# పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలి

**- అంగన్‌వాడీలకు సూచించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారానికి తోడ్పడే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు నాటాలని, వాటిని సమర్థవంతంగా సంరక్షించడం ద్వారా చిన్నారులు, గర్భిణి, పాలిచ్చే తల్లులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ మండలం తోగూడెం%-%2 అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పోషణ్ వాటిక ఏర్పాటు విషయమై అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లి, శిశు ఆరోగ్యంపై చర్చించారు. ముఖ్యంగా ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం పంపిణీ విధానంపై సమీక్షించి, తల్లుల నుండి నేరుగా బాలామృతం వినియోగం ఎలా జరుగుతోంది, పిల్లలు తీసుకుంటున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. తల్లులు



అందిస్తున్న సమాధానాలను శ్రద్ధగా విని, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోషకాహార లోపం రాకుండా అంగన్వాడి కేంద్రాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి అంగన్వాడి కేంద్రం సమయానికి



ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులు ఆహారం తీసుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీఓ, సూపర్వైజర్ అశోక, ఏపీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు**

**- పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**




**చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి జిల్లా :** సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

## స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సంసిద్ధం కావాలి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**





**చర్చ, సత్తుపల్లి:**స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పాత సెంటర్ నందు గల క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం సత్తుపల్లి రూరల్ మండల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించాలని, గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జడ్పిటిసి కూసంపూడి రామారావు, దొడ్డ శంకర్ రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బొడ్డు శివ బాబు, వాసిరెడ్డి, నాగయ్య, నాగబత్తిని చంటి, క్యామ శ్యాంసన్, మోటపూతుల నాగేశ్వరరావు, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, కొప్పుల అప్పారావు, కొడిమెళ్ళ అప్పారావు, పురుషోత్తం, వాడే కృష్ణారావు, మోదుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**







**చర్చ :- కరీంనగర్ :**నర్సరీలో పెరుగుతున్న మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం నగరపాలిక ఆధ్వర్యంలో ఎల్ఎండీ సమీపంలో ఏర్పాటు చేసిన నర్సరీని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా నీటిని అందిస్తూ ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నర్సరీ లో పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేయాలన్నారు.రోడ్డు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని సూచించారు. పండ్ల మొక్కలను ఉమెన్స్ కాలేజీలో.. ఇతర చోట్ల పలు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పెరిగిన మొక్కలను వృథా చేయకుండా తప్పనిసరిగా నాటించాలని పేర్కొన్నారు. వారి వెంట మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్, ఏఈ సల్మాన్ తదితరులు ఉన్నారు. స్థల పరిశీలన..మున్సిపల్ వాహనాలు నిలుపుదల కోసం కోటి రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసేందుకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్..మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ కు పలు సూచనలు చేశారు. పనులు వేగవంతం చేయాలి బాలసదన్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి సమీపంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ. రెండు కోట్లతో చేపట్టిన బాలసదన్ భవన నిర్మాణ పనులను నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తిచేసి భవనం అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట మున్సిపల్ ఈ ఈ సంజయ్ కుమార్, తదితరులు ఉన్నారు. వాహనాలకు పూజ విజయదశమి పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలో సబ్ స్టేషన్ వద్ద మున్సిపల్ రేకుల షెడ్డులో మున్సిపల్ వాహనాలకు పూజ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.. అర్చకుల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్,మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి









**చర్చ, సత్తుపల్లి:**కల్లూరు పట్టణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రుల పూజా కార్యక్రమం, అన్న ప్రసాద కార్యక్రమంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దసరా సందర్భంగా ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రులు కార్యక్రమంలో ఆర్యవైశ్యుల పాత్ర చాలా గొప్ప దైనది అని అన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రసాదం సాక్షాత్తు దేవి ప్రసాదంగా భక్తులు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నీరజ చౌదరి, దమ్మపేట మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తిచంద్రరావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళ, యూత్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# అన్ని స్థానాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచదర్ రావు





**చర్చ :- కరీంనగర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైంది. ముందు జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేయాలి. ఏకగ్రీవంగా ఉన్న చోట బి.ఫాం ఇవ్వాలి. వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుంది. అత్యధిక స్థానాలను సాధిస్తాం.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్. కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారు. తాజామాజీ సర్పంచులు పడిన యాతన వర్ణణాతీతం. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారు. కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసింది. రైతు భరోసా ఇయ్యడం లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల అకౌంట్లో నిధులు జమ చేస్తోంది. ఉచితంగా బియ్యం అందిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రోడ్లు, నర్సరీలు, ఇంటింటికీ నీళ్లు సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవే.బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే.... కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోంది. బీజేపీ మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోంది. బీజేపీని ఆదరించాలని కోరుతున్నా. గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోంది. ఎరువుల పంపిణీ చేతగాక కృత్రిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ దే. మొన్ననే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఖరీఫ్ సీజన్ లో పూర్తిస్థాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నాం. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొస్తాం. గ్రామాలు బాగుపడాలంటే బీజేపీని గెలిపించండి. 42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే రెండేళ్ల జాప్యం చేశారు. హైకోర్టు ఆదేశించినందునే తప్పనిసరై ఇష్టం లేకపోయినా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది. ఎన్నికలు జరగాలన్నదే బీజేపీ అభిమతం. కోర్టుకు కాంగ్రెస్ నేతలే వెళ్లినట్లున్నారు. రాజ్యాంగ బాధ్యతను కాంగ్రెస్ తీసుకోవాలి. ఎన్నికలు జరిపి తీరాలని కోరుతున్నా.దేశంలో రిజర్వేషన్లకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అనేక సామాజిక సమస్యలుంటాయి. రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే. రాష్ట్రంలో బీసీఈ ముస్లింలకు సంబంధించినదే. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కు మాత్రమే ఆనాడు పరిమితం చేశారు. కానీ ఈనాడు వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. దీనికి బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. స్థానిక ఎన్నికలపై కోర్టు ఏ విధంగా స్పందిస్తోందో వేచి చూడాలి. కోర్టు తీర్పును ముందుగా ప్రిడిక్ట్ చేయలేం.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతి పాల్పడింది. ఈ ప్రాజెక్టు మొత్తం విచారణ చేయాలి. కానీ మేడిగడ్డ, సుందిళ్లకే పరిమితం చేయడం సరికాదు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక ప్రకారం వాటిని రిపేర్ చేయాలి. పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకం. పార్టీని వీడేటప్పుడు రాజీనామా చేయాలన్నదే మా అభిమతం.


## అనాధాశ్రమంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్ మనుమరాలు ధృతి పుట్టినరోజు సందర్భంగా బుధవారం కొత్తగూడెం పట్టణం చమన్‌బస్తీలోని జ్యోతి అనాధ, వృద్ధాశ్రమంలో చిన్నారి కేక్ కట్‌చేసి అన్నదానం చేశారు. ప్రకృతి హరితదీక్షపరురాలు నైనిక రజువా, అఫాన్ జైదీలు పాల్గొని చిన్నారి ధృతికి మొక్కను ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధృతి కుటుంబ సభ్యులు, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు, నాయకులు రజాక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మాక్షమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ వద్దిరాజు





**చర్చ, వరంగల్:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరంగల్‌లో కొలువైన పద్మాక్షమ్మ ఆలయాన్ని బుధవారం సందర్శించారు. ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు కూసం శ్రీనివాసులుతో కలిసి ఆలయానికి విచ్చేసిన సందర్భంగా వేద పండితులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి పట్టు వస్త్రాలు బహుకరించి, అభిషేకం చేసి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ రవిచంద్ర, శ్రీనివాసులకు వేద పండితులు ఆశీర్వచనాలు పలికి, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# విజయదశమి' ప్రజల జీవితాల్లో ఐక్యత, ఆనందం తేవాలి

**- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**




**చర్చ, భద్రాచలం:**విజయదశమి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో సత్యం,్య దర్మం, న్యాయం, ఐక్యత, ఆనందం తీసుకురావాలని భద్రాచలం డివిజన్ ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా ఆయన ప్రజలకు పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. విజయదశమి పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ నెల 4వ తేదీన గోదావరి నదిలో అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులు, కమిటీ సభ్యులు పోలీస్ వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. దసరా పండుగ సందర్భంగా ముఖ్యంగా జమ్మి (శమీ) చెట్టు పూజ, రావణ దహనం, ఆయుధపూజ వంటి అనేక సంప్రదాయాలు జరుపుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, ఆదేశాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. రావణ దహన కార్యక్రమం శాంతియుతంగా ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా నిర్వహించాలని ఏఎస్పీ కోరారు.

## జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**చర్చ, క్రైమ్ భద్రాద్రి కొత్తగూడెం:**విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు.ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధిస్తూ ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు

## అపూర్వ రాగం (హాలుని 'గాథా సప్తశతి' ఆధారంగా రూపొందించిన ప్రణయ గాథ)

కోరికల వలలో చిక్కుకున్న వాని నట్టి కోర్కెలు వెంటాడి యాహరించు ననవసరపు పనుల యందు తనను తాను మనిషి పోగొట్టుకొనుచుండు మాయ కతన (కోరికల వలలో చిక్కుకున్న వాడిని ఆ కోరికలే వెంటాడి నశింపజేస్తాయి. మనిషి మాయలో చిక్కి, అనవసరపు పనులను చేస్తూ, తన ఉనికిని తానే పోగొట్టుకొంటుంటాడు)అది ఒక అంధకూపం. లోపల మనిషి మూలుగు స్పష్టంగా వినిపిస్తున్నది. మరొక సందర్భంలో అయితే సీహా దేవి ఏదో ఒక ఉపాయం చేసి ఆ మనిషిని బయటికి తీసేదే! కానీ, ఇప్పుడున్న పరిస్థితి వేరు. తాము తమ రాజ్యపు సరిహద్దులకు ఈవల ఉన్నారు. రథం, రథసారథి ఎక్కడ ఉన్నారో వెతుక్కోవాలి. ఇంకొక గడియ గడిస్తే పొద్దుగూకేటట్లు అనిపిస్తున్నది.వీళ్లు ఇట్లా అయోమయంగా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుండగానే.. దూరాన ఇద్దరు మనుషులు కనిపించినారు. చేతులు ఊపుతూ వాళ్లను దగ్గరికి రమ్మని కేకలు వేసినారు రోహా, సీహా. కొంచెం ప్రయత్నం చేయగానే వాళ్లు గమనించి పరుగెత్తుకొని వచ్చినారు. అందులో ఒకడు తమ రథసారథి కహిలుడు. ఇంకొకరు బౌద్ధ సన్యాసి. తథాగతునికి శరణు పలికినారు ఇద్దరూ."అమ్మా! మీరు ఇక్కడ ఉన్నారా? మీ కొరకు వనమంతా వెతుకుతున్నాను. పదండి తల్లీ! తొందరగా వెళదాం. ఇది మన రాజ్యం కూడా కాదు. మీరు మన పొలిమేరలు దాటి వచ్చినారు. పొద్దు గూకేలోపు మనం ఇక్కడినుండి వెళ్లవలసినది" అన్నాడు కహిలుడు."అది సరేగానీ, ఈ పాడుబడిన బావిలో ఎవరో పాంథుడు పడిపోయినట్లు ఉన్నాడు కహిలా! అతన్ని కాపాడటం మన విధి. ముందు ఆ పని చూడండి" అన్నది రోహా"అమ్మా! మనకు అంత సమయం లేదు.." అని ఇంకా ఏదో చెప్పబోయినాడు కహిలుడు."తల్లులారా! మీది మెత్తని మనసు. ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం మానవ ధర్మం. బుద్ధ దేవుడు సెలవిచ్చిన సంఘం శరణం గచ్ఛామి పరమార్థం ఇదే. సారథి శ్రేష్ఠా! మనం ఇద్దరమూ పూనుకుంటే ఎక్కువ సమయం పట్టదు" అన్నాడు సన్యాసి.

"మేము కూడా సహకరిస్తాం. త్వరపడండి!" ఉత్సాహంగా అన్నది సీహా. కహిలుడు వాదించి మరికొంత సమయం వృథా చేయదలచుకోలేదు. ఆ బౌద్ధ సన్యాసికి అభివాదం చేసి, చేరువలోనున్న ఒక పెద్ద చెట్టు తీగను ఖడ్గంతో నరికి తీసుకొని వచ్చినాడు. దానిని బావిలోకి "పాంథ కిశోరా! బయటికి రా! నీకేం భయంలేదు. ఇదిగో ఈ తీగను పట్టుకొని పైకి ఎగబాకు" లోనికి తొంగి చూస్తూ, బిగ్గరగా అరిచినాడు. లోపలి నుండి సమాధానం లేదు కానీ మనిషి మూలుగు శబ్దం అధికమైంది. అతడేదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అనిపిస్తున్నది కానీ మాట స్పష్టంగా వినిపించడం లేదు. కహిలుడికి విసుగు, అసహనం అధికం అవుతున్నాయి. 'ఈ సన్యాసి ఎవడో చివరకు నా వృత్తికి ఎసరు పెట్టేటట్లు ఉన్నాడు' అనుకుంటూ అతని వంక చురచురా చూసినాడు. ఆ సన్యాసి పేరు మాధవుడు. చెరగని చిరునవ్వుతో కహిలుని చూసి.. "నాయనా! కొంచెం ఓపిక వహించు. ఈ కూపములోనికి దిగి, ఆ అభాగ్యుని నేను పైకి తెస్తాను" అన్నాడు.కహిలుడు ఏదో అనబోయే లోపు%ా% "మంచి ఉపాయం స్వామీ! తమరు ఆ పని చేస్తే, మేము ముగ్గురమూ ఈ తాడు పట్టుకుంటాము" అన్నది రోహా.

అందుకు కహిలుడు.. "అట్లయితే మీరు ఇతణ్ని లోపలికి వెళ్లనీయండి. ఈ లోపున నేను రథము తీసుకొని వస్తాను" అని ఆ తీగను మెరుపు తీగలిద్దరికీ ఇచ్చి, రథం కోసం పరుగెత్తినాడు.ఆ సోదరీమణులు తీగను పట్టుకోగా, మాధవుడు దాని ఆధారంగా నూతిలోనికి దిగినాడు.అక్కడ పోదన నగరంలో%ా% మల్లికాపురం వెళ్లనవసరం లేదని తల్లి చెప్పడం విని మిత్రుడు పడుతున్న అవస్థ చూసి.. 'ఏదో ఒకటి చేయాలి ' అనుకొన్న వామదేవుడు.

"అది కాదు చిన్నమ్మా! నీవు తననే పంపిస్తావని అనుకొని, జయసేనుడు అందుకు సంసిద్ధమవుతున్నాడు" అనేసినాడు. "పిచ్చివాడు!" వామదేవుని మాటలను తేలికగా తీసుకొని, కొడుకును ముద్దుగా మందలిస్తూ, తన ఆంతరిక మందిరం వైపు సాగిపోయింది సిరిసత్తి.

"మిత్రమా! ఇదేమి విపత్కరం? నేను ముందుగా నా అందాల దయిత (భార్య)ను చూడాలని అనుకున్నాను కదా! ఆరోజు పరస్త్రీ అనుకుని చూడటానికి జంకి, సరిగ్గా చూడలేదు. తను నా భార్య అని తెలిసిన క్షణం నుంచి మనసు మనసులో లేదు. ఇప్పుడు తానే వెళ్తానంటున్నది అమ్మ. నన్ను వెంట తీసుకొని వెళ్లనని చెప్పకనే చెప్పింది. నేటికి నాలుగవ రోజున ఆమె వెళ్లి, ఐదవ రోజున అక్కడ ఉండి, ఆరవ రోజు ఇక్కడికి తీసుకొస్తే%ా%.ప్! కష్టం!!! అన్ని రోజులు నా రోహను నేను చూడకుండా ఉండలేను" తీవ్రంగా తల విదిలించినాడు జయసేనుడు.

ఇద్దరూ ఆలోచనలో పడ్డారు. "కొంచెం ప్రమాదకరం! అయినా నువ్వు సిద్ధమైతే ఒక ఉపాయం ఉన్నది" చివరకు అన్నాడు వామదేవుడు. "నా ప్రియ భామిని కోసం ఎంత ప్రమాదమైనా ఎదుర్కొనడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అన్నాడు జయసేనుడు. వామదేవుడు తన ఆలోచనను జయసేనునికి తెలియజేసినాడు. అది విని ఉబ్బితబిబ్బైనాడు జయసేనుడు.

అలసుద్ది%ా% నీలమేఘ ఛాయలో మెరిసిపోయే పదారేండ్ల పిల్ల. మౌనంగా తన పని తాను చేసుకుని పోయే ముగ్ధ. నోరు తెరిచిందా.. ముత్యాల వంటి మాటలతో ఆకట్టుకునే జాణ. అవసరమైతే నలుగురిని అవలీలగా ఎదుర్కొని, మట్టికరిపించగల సాహసి. దాని నడక కరి. నవ్వు వెన్నెల సిరి. దొరసాని పిలుపునందుకొని వినమ్రంగా నిలుచున్నది.

అలసుద్దిని ఆపాద మస్తకం చూస్తూ.. "ఏందే సుద్దీ! మీ అయ్య నీ మనువు కోసం ఏమన్నా యత్నాలు చేస్తున్నాడా ?" అంది సిరిసత్తి. ఆ ప్రశ్నలో ఒక ఆత్మీయత, ఒకింత వాత్సల్యం కలగలిసి ఉన్నాయి. అలసుద్ది మాట్లాడలేదు. సిగ్గుతో తలవంచుకొని నేలమీద పిచ్చి గీతలు గీస్తున్నది.. బొటనవేలుతో."అంతఃపురంలో పని మానేస్తావా?" అడిగింది సిరిసత్తి. వెంటనే అడ్డంగా తల ఊపింది అలసుద్ది."నా దగ్గర మానేస్తావా?" మరో ప్రశ్న సంధించింది మరింత వేగంగా యజమాని. కాదన్నట్లు తల అడ్డంగా తిప్పింది సుద్ది. "కానీ, మానేయాలి!" ఆజ్ఞాపించినట్లు అన్నది సిరి.'ఎందుకు?' అన్నట్లు గుడ్లు వెళ్లబెట్టింది అలసుద్ది. "భయపడకు! ఇకపై నీవు పూర్తిగా చిన్నమ్మ గారి సేవలో కాలం గడుపవలసి ఉంటుంది" నవ్వుతూ అన్నది

# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

**- ఆయుధ మరియు వాహన పూజల్లో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం ఐ.పి.ఎస్.**







**చర్చ:-కరీంనగర్** కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి మరియు వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారో గ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటుఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల్లోకి వెళ్ళండి.నేటి కాంగ్రెస్ సర్కార్ మోసం, నాటి టిఆర్ఎస్ సర్కార్ దోపిడి పై గళమెత్తండి

**- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ మోది ప్రభుత్వం చేస్తున్నవే.**

**-కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లను నమ్మే పరిస్థితి లేదు**

**- బిజెపి వైపు ప్రజలంతా చూస్తున్నారు... ఎమ్మెల్సీ ఎన్నికలతో బిజెపి శక్తి చాటి చెప్పాం**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలి.. బిజెపి సత్తా చాటి చెప్పాలి**

**- కరీంనగర్ బిజెపి ముఖ్య నేతల సమావేశంలో స్టేట్ చీఫ్ రామచందర్ రావు వ్యాఖ్యలు**






**చర్చ :- కరీంనగర్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ఆరు గ్యారెంటీలతో, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, అధికారంలో ఉండి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న బి ఆర్ ఎస్ వ్యవహారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున పార్లమెంటు కార్యాలయంలో జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, ప్రబారీలు, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ రావు స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. దేశాన్ని 60 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నేడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలన్నీ మోది ప్రభుత్వమే చేస్తున్నవేనన్నారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ప్రజలకు అర్థమైందని , ఆ రెండు పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు. దేశప్రజలంతా బిజెపి నరేంద్ర మోది నాయకత్వంపై నమ్మకం , విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కూడా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు. జరగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, చీఫ్ స్పోక్స్ పర్సన్ ఎన్ వి సుభాష్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, తాజా మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా పదాధికారులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 'శాస్త్రి'కి నివాళి ఇదేనా

**- శిథిలమైన లాల్‌బహద్దూర్ శాస్త్రి విగ్రహం**

**- పట్టించుకోని అధికారులు, నాయకులు**

**- నేడు 'శాస్త్రి' జయంతి..**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**

ప్రధాన మంత్రిగా భారత దేశానికి విశేష సేవలందించిన వారిలో లాల్ బహద్దూర్ శాస్త్రి ఒకరు. 1964 నుంచి 1966 వరకు రెండేళ్లు ప్రధానిగా పనిచేసిన ఆయన 'జై జవాన్ %-% జై కిసాన్' అనే నినాదాన్ని ఇచ్చారు. అటువంటి గొప్ప నాయకుడికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అవమానం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి అతి సమీపంలోగల రామవరం నందు లాల్ బహద్దూర్ శాస్త్రి విగ్రహం ఉండేది. ప్రతి ఏడాది అక్టోబర్ 2వ తేదీన శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించేవారు. అయితే ది.25.09.2024న తెల్లవారుజామున 108 వాహనం శాస్త్రి విగ్రహాన్ని ఢీకొట్టడంతో విగ్రహం నేలకూలింది. పాక్షికంగా ధ్వంసమైన ఆ విగ్రహాన్ని పక్కనే పడేయడంతో అదికాస్తా నేడు శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వ అధికారులుగాని, నాయకులు గాని శాస్త్రి విగ్రహాన్ని పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక మాజీ ప్రధానికి ఇచ్చే గౌరవం ఇదేనా అని చర్చించుకుంటున్నారు. కనీసం ప్రభుత్వ అధికారులైనా ఆయన విగ్రహాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉండగా, వారు కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఆయన విగ్రహాన్ని పునరుద్ధరించకపోవడంతో రెండేళ్లుగా జయంతి వేడుకలు జరుపుకునే పరిస్థితి లేదు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి ధ్వంసమైన మాజీ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి విగ్రహాన్ని పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడల ను ప్రోత్సహిస్తాం: డాక్టర్ కాపా మురళీకృష్ణ

**- షటిల్ పోటీ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం**





**చర్చ, వైరా:** లయన్స్ క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి పురస్కరించుకొని చిన్నారులకు షటిల్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. వైరాలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, నేటి ఓటమి రేపటి గెలుపుకు బాటని అన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఉందని ఈ షటిల్ పోటీలు ద్వారా వ్యక్తమైందని చెప్పారు. ఇప్పటికే కొంతమంది చిన్నారులు రాష్ట్రస్థాయిలో షటిల్ పోటీల్లో ఎంపికయ్యారని తెలిపారు. మంగళవారం నిర్వహించిన షటిల్ పోటీల్లో మధిర, కల్లూరు, వైరాకు చెందిన చిన్నారులు విజేతలుగా నిలువగా గెలుపొందిన వారికి మెడల్స్, షీల్డ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాం బాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు, సెక్రెటరీ గంగవరపు కిషన్ రాయి, కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, షటిల్ పోటీలు నిర్వహించిన కోచ్ షేక్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరం పంజాబ్ గడ్డలో ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో అన్నదానం

**చర్చ ,భద్రాద్రి కొత్తగూడెం:** పంజాబ్ గడ్డ 18వ డివిజన్ మాత-శిశు రోగ్య కేంద్రం వద్ద ఆటో డ్రైవర్స్ , ఓనర్స్ ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు కుల, మతాలకు అతీతంగా నవరాత్రులు నిర్వహించడం విశేషమన్నారు. ముఖ్యంగా ముస్లిం సోదరులు ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించగలిగారని ప్రశంసించారు. అమ్మవారిని ప్రార్థించి మాత-శిశు ఆసుపత్రిలో శిశు మరణాలు తగ్గాలని, ఆటో డ్రైవర్ల కుటుంబాలు పిల్లలకు ఉన్నత విద్యను అందించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని కోరారు. అలాగే ఆటో కార్మికులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి నేరాలు అరికట్టేందుకు సహకరించాలని జమలయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.కే. హమీద్, బడుగు భాస్కర్, కృష్ణ బాబు, ఖాన్ సర్వర్, చిన్న శేఖర్, సిపిఐ నాయకులు బాలాజీ నాయక్, రాజాని దేవదాస్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# శమీ పూజకు సర్వం సిద్ధం

- జమ్మి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు
- నేడు విజయదశమి



















**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
శ్రీ దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా గురువారం ఆఖరిరోజు విజయదశమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు




నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించడంతోపాటు ఆయుధ పూజలు, వాహన పూజలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక సాయంత్రం శమీ పూజ (జమ్మి ఉత్సవం)కు ఆయా ప్రాంతాలు ముస్తాబయ్యాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని రైటర్‌బస్తీ, కార్మిక ప్రాంతాలైన రామవరం, రుద్రంపూర్‌తోపాటు లక్ష్మీదేవిపల్లి మండలంలోని ముర్రేడువాగు పక్కన జమ్మి ఉత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రావణాసుర సంహారం కోసం ప్రత్యేకంగా రావణుడి ప్రతిమలను సిద్ధం చేశారు. జమ్మి ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలను అలరించేందుకు వివిధ రకాల బాణాసంచాను సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పూలచెట్టు, నాగు పాము, తారాజువ్వలు, టపాసులతో జమ్మి ఉత్సవాలను మరింత ఆకర్షణీయంగా చేసేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. - అందరికీ శుభం కలగాలి: శ్రీధరాచార్యులు, పూజారిదసరా నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆఖరి రోజు విజయదశమి సందర్భంగా నిర్వహించే శమీపూజ సందర్భంగా భక్తులు 'ఓం శమీదేవ్యై నమః శమీ వృక్షాయ నమః' మంత్రాన్ని జపించాలి. విజయదశమి అందరి కుటుంబాల్లో సుఖ సంతోషాలను కలిగించాలి. అందరికీ శుభం జరగాలి.

# సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే మట్టా రాగమయి

**చర్చ, సత్తుపల్లి:** విజయదశమి పర్వదినం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక నియోజకవర్గశుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగాసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడంవిశేషమని,విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం మరియు సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని,అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రాగమయి ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలోసుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు.



# నేను పీఎం అయితే.. ఒవైసీ ఆసక్తికర సమాధానం..




**న్యూఢిల్లీ/ హైదరాబాద్, అక్టోబర్ 1(చర్చ):** పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ కు గట్టి సమాధానం చెప్పేందుకు వచ్చిన అవకాశాన్ని భారత ప్రభుత్వం జారవిడుచుకుందని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. పాక్ ఉగ్రచర్యకు గట్టి ప్రతీకారం తీర్చుకోవాలనే సెంటిమెంట్ ప్రజల్లో బలంగా ఉందని, అయితే ఉగ్రదాడి అనంతరం చేపట్టిన మిలటరీ ఆపరేషన్‌ను కేంద్రం ముగించడంతో మంచి అవకాశాన్ని జారవిడుచుకుందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఒవైసీకి ఊహాజనిత ప్రశ్న ఒకటి ఎదురైంది.
మీరే ప్రధాని అయితే.. మీరే ప్రధాని అయి ఉంటే పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఎలాంటి చర్య తీసుకునేవారని మీడియా అడిగిన ప్రశ్నకు ఒవైసీ సూటిగా స్పందించారు. 'వాస్తవానికి అనుగుణంగానే నేను వ్యవహరిస్తా. మా లక్ష్యం కేవలం అధికారంలో కూర్చోవడం, మంత్రులు కావడం కాదు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం గట్టి సమాధానం చెప్పే మంచి అవకాశాన్ని మనం జారవిడుచుకున్నామని ఒక భారతీయుడిగా నేను గట్టిగా చెప్పగలను' అని అన్నారు.
ఎందుకు ఆపేశారు? ఆపరేషన్ ఎందుకు ఆపేశారని ప్రశ్నించినప్పుడు... 'ఎందుకు ఆపేశారో నిజంగా నాకు తెలియదు. యుద్ధం తరహా పరిస్థితి నెలకొంది. అకస్మాత్తుగా ఆపరేషన్ ఆపేశారు. నేను చాలా ఆశ్చర్యానికి గురయ్యా. యావద్దేశం నిర్ణయాత్మక స్పందన తెలియజేసేందుకు రెడీగా ఉంది. పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పాలని కోరుకుంది. మళ్లీ అలాంటి అవకాశం రాదు. ప్రభుత్వం మంచి అవకాశాన్ని వదులుకుంది. ఇప్పుడు కేవలం పార్లమెంటులో కూర్చుని, పీఓకేను ఎలా తిరిగి రాబట్టుకోవాలనే దానిపై మాట్లాడుకోవాలి' అని ఒవైసీ అన్నారు. కాగా, పహల్గాం ఉగ్రదాడికి స్పందనగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, తాత్కాలిక విరామం ఇచ్చినప్పటికీ ఆపరేషన్ సిందూర్ ఆగిపోయినట్టు కాదని, ఇది కొనసాగుతూనే ఉంటుందని ప్రభుత్వం ఇటీవల పలుమార్లు ప్రకటించింది. 2025 ఏప్రిల్ 22న పహల్గాం దాడిలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అమానుషంగా బలి తీసుకున్నారు. ఇందుకు ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్'తో పాక్‌లోకి భారత బలగాలు దూసుకెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. అదే సమయంలో డ్రోన్లు, క్షిపణులతో జమ్మూకశ్మీర్‌లోని జనావాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు పాల్పడగా భారత్ దీటుగా స్పందించింది. దీంతో పాక్ చేతులెత్తేసింది. కాల్పుల విరమణ ప్రతిపాదనతో ముందుకు రావడంతో భారత్ అంగీకరించింది..

# ఈ నెల 6 నుంచి కాలేజీలు బంద్!





**హైదరాబాద్, అక్టోబర్ 1(చర్చ):** తెలంగాణలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు మరోసారి బంద్ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ నెల 6 నుంచి కాలేజీల బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఈరోజు అన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అత్యవసరంగా సమావేశం కానున్నాయి. పెండింగ్ బకాయిలపై కార్యాచరణను ఈ భేటీలో రూపొందించనున్నారు. కాగా ఇటీవల రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుండి నిరవధిక బంధ్ కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.
**మాట తప్పారు?..** కాలేజీలు బంద్ కు పిలుపునివ్వడంతో విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందనే నేపథ్యంలో ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలకు సానుకూలంగా స్పందించి బంద్ పిలుపునకు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా, దీపావళిలోగా పెండింగ్ లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేయనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటన చేశారు.అయితే.. ఈ ప్రకటన వెలువడి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా పెండింగ్ బిల్లులను విడుదల చేయలేదు. దీంతో మరోసారి ఆందోళన బాట పట్టేందుకు ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఇవాళ ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరగనుంది. ఈ సమావేశం అనంతరం కాలేజీల బంద్ పై ఒక క్లారిటీ రానుంది. అయితే కాలేజీలు బంద్ అవ్వుతానే ప్రచారంతో తమ పిల్లల చదువుపై ప్రభావం చూపుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రెండు బైక్ లు 'డీ' ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి



**హైదరాబాద్, అక్టోబర్ 1(చర్చ):** రంగారెడ్డి జిల్లా తుక్కు గూడ మున్సిపాలిటీ పరిధి మంఖల్ సర్వీస్ రోడ్డులో ప్రమాదం,రెండు బైక్ లు 'డీ' ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బడా కాంట్రాక్టర్లు ఆనందంగా ఉంటే చాలా రేవంత్ రెడ్డి గారు



హైదారబాద్ : కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కన్నెర్ర జేశారు. పలు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు.గత ఐదు నెలల నుండి సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తులకు జీతాలు రాలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా రాలేదని ధ్వజమెత్తారు. ఈ దసరాకు వాళ్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?బంధువులు ఇంటికొస్తే ఏం పెట్టాలె వాళ్లకు? అని సర్కార్‌ను ఆర్ఎస్పీ నిలదీశారు.కేవలం మీరు, మీ దగ్గరున్న బడా కాంట్రాక్టర్లు మాత్రమే మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకొని ఆనందంగా ఉంటే చాలా సీఎం రేవంత్ రెడ్డి గారు? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# కేటీఆర్ ప్రతీదీ రాజకీయం చేస్తున్నారు: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి




హైదరాబాద్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతీదీ రాజకీయం చేయొద్దని కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. మీ పార్టీలో ఒక్క ఎమ్మెల్యే.. ఏ రోజైనా తనకు సంబంధించిన ఇష్యూ పైన మాట్లాడారా? అని ఆయన కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు కావాల్సిన అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏరోజైనా మా(కాంగ్రెస్) పార్టీలో, మా ప్రభుత్వంలో స్వేచ్ఛ ఎక్కువ అని చెప్పిన అనిరుధ్ రెడ్డి.. 'మా ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంది. మీ పాలన.. నిరంకుశత్వ పాలన. మీది రౌడీయిజం పాలన. అది చూడలేకనే ప్రజలు మిమ్మల్ని.. మీ పార్టీని బొంద పెట్టారు. నేను పోరాటం చేసేది ప్రతిపక్ష కోసం, నా జడ్చర్ల నియోజకవర్గం ప్రజల కోసం. మీ ఎమ్మెల్యేలు రౌడీయిజం చేసేది ఫ్యాక్టరీల్లో వసూళ్ల కోసం, కమీషన్ల, భూకబ్జాల కోసం అని మీరు గమనించాలి' అని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.తాను చెరువుల్లో చేపలు చనిపోతున్నాయని ముదిరాజుల కోసం ఫైట్ చేస్తున్నాని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఫ్యాక్టరీల్లో పొల్యూషన్ వచ్చినా వాళ్లకు కమీషన్ వస్తే చాలని, ఎప్పుడు కూడా ఈ సమస్య పై మాట్లాడలేదని మీరు గుర్తించాలని అనిరుధ్ రెడ్డి.. కేటీఆర్ ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు.

# స్థానిక ఎన్నికల్లో సీపీఎం పోటీకి సిద్ధం



అచ్చంపేటరూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఎంసిద్ధంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ వెల్లడించారు. అచ్చంపేట పట్టణంలో సీపీఐఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సమావేశం దేశనాయక్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు . నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటం నిర్వహిస్తున్న సీపీఎంకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలిపించాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు భారీ వర్షాల వలన రైతాంగాన్ని పంట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# రెచ్చిపోయిన కానిస్టేబుల్ ఫ్యామిలీ.భవానీ భక్తుడిపై దారుణం



నల్లగొండ, అక్టోబర్ 1: పట్టణంలో జరిగిన చిన్న తప్పిదం కారణంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓ విషయంపై ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై విజిలెన్స్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు దాడి చేశారు. బస్సు డ్రైవర్‌ను చితగ్గొట్టారు. ఈ క్రమంలో బస్‌లోనే ఉన్న ఓ జర్నలిస్ట్.. తన వృత్తిధర్మంగా వీడియో తీశారు. పైగా అతడు భవానీ మాత మాల దీక్షలో ఉన్నారు. వీడియో తీయడాన్నిచూసిన కానిస్టేబుల్ భార్య.. దీక్షలో ఉన్నారని కూడా చూడకుండా జర్నలిస్టుపై అసభ్యకరంగా బూతులతో చెలరేగిపోయింది. పెద్ద పెద్ద పోలీసు అధికారులకు చెప్పినా ఏం చేయలేరంటూ రెచ్చిపోయింది. తాము పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్లమే అంటూ కానిస్టేబుల్ సుపుత్రుడు కూడా రెచ్చిపోయాడు. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.హైదరాబాద్ నుంచి నల్లగొండకు వస్తున్న ఆర్టీసీ బస్సు.. క్లాక్ టవర్ సెంటర్‌లో 0405 కారుకు అనుకోకుండా తగిలింది. ఆ కారు ఓ విజిలెన్స్ కానిస్టేబుల్‌కు చెందింది. దీంతో కానిస్టేబుల్ కుటుంబసభ్యులు మితిమీరి ప్రవర్తించారు. డ్రైవర్‌ను చితకబాదడంతో పాటు భవానీ మాల వేసుకున్న జర్నలిస్టుపై కూడా దుర్భాషలాడారు. దీంతో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. అయితే భవానీ దీక్షలో ఉన్న వ్యక్తి పై అనుచితంగా ప్రవర్తించడంపై భవానీ భక్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సదరు కానిస్టేబుల్‌పై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో భవానీ భక్తులు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని భవానీ స్వాములు డిమాండ్ చేస్తున్నారు.

# ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణం




హైదరాబాద్, అక్టోబర్ 1: బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు ఎంపీ ఈటల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్టుకు వెళ్లాలని ఈటల రాజేందర్ అనటం తప్పన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ చిత్తశుద్ధికి ఈటల వ్యాఖ్యలు నిదర్శనమన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరమైతే సొంత పార్టీ బీజేపీతో ఈటల కొట్లాడాలని అన్నారు. ఈటల ఫైటర్ అయి ఉండి.. గౌరవం తగ్గించుకునే విధంగా మాట్లాడారని విమర్శించారు. ఉద్యమకారుడు, బీసీ బిడ్డ ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణమన్నారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు స్వాగతిస్తారని.. కానీ ఈటల మాత్రం ఎన్నికల తర్వాత కోర్టుకు వెళ్తానంటున్నారని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్లిన వారు సీఎం రేవంత్ రెడ్డికి దగ్గర వ్యక్తులంటూ వ్యాఖ్యలు చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం వస్తుంటే కోర్టుకు పోతామని ఈటల ఎలా అంటారని ప్రశ్నించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్‌ను బీజేపీ పాస్ చేపించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు మోదీని కలవాలన్నారు. రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లును పాస్ చేయించాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా లేని గ్రామాలను తప్పుల తడక అని విమర్శలు గుప్పించారు. గ్రామాలను ఆయా వర్గాలకు రిజర్వ్ చేశారన్నారు. రిజర్వేషన్ ఖరారులో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేశామంటోన్న రేవంత్.. రిజర్వేషన్ల కేటాయింపులో వర్గీకరణ పాటించలేదని ఫైర్ అయ్యారు. ఎస్సీల్లో మాదిగలకు ఎన్ని సీట్లు కేటాయించారో ఎందుకు చెప్పలేదని నిలదీశారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణనను బయట పెట్టాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.మాకు అదే ముఖ్యం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు కవిత. ఉప ఎన్నికల్లో ఎవరూ గెలిచినా పెద్ద తేడా ఏమీ ఉండదని తెలిపారు. జాగృతి టార్గెట్ బీసీ రిజర్వేషన్లు సాధించటమే అని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాదని స్పష్టం చేశారు. 8వ తేదీన కోర్టు తీర్పును బట్టి స్థానిక సంస్థల ఎన్నికలపై తమ స్టాండ్ చెప్తామన్నారు. పోటీ చేసే అంశంపై తమ నాయకులతో చర్చించి నిర్ణయిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రిపేర్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మంచిదే అని అన్నారు. బీఆర్ఎస్.. బీసీ రిజర్వేషన్లపై సీరియస్‌గా ఫైట్ చేయాలని కవిత సూచించారు.

# మాదంతా ఖాకీ బుక్ పింక్ బుక్ తెలీదన్న డీజీపీ



హైదరాబాద్, అక్టోబర్ 1: తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.మావోయిస్టులు.. ఆ భయం వద్దు.మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నప్పుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా నక్సైన్ అవలేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్లతో చర్చలు అనవసరమని చెప్పారు.పూర్తి సహకారం.సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ %ం% విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

# కొండాపూర్‌లోని ఆ 57.09 ఎకరాలు ప్రభుత్వానివే - కోట్ల విలువైన ఆస్తిని కాపాడిన హైకోర్టు



హైదరాబాద్: కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాజేయాలన్న ప్రైవేట్ వ్యక్తుల ప్రయత్నాలకు హైకోర్టు గండి కొట్టింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ సర్వేనెం 50లోని 57.09 ఎకరాలు ప్రభుత్వానివే అని పేర్కొంటూ రెండు దశాబ్దాల వివాదానికి తెరదించుతూ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. రికార్డులన్నింటినీ పరిశీలిస్తే ప్రభుత్వ భూమి కాజేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు స్పష్టమవుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఒక్కోక్కరికి 3 ఎకరాల చొప్పున : కొండాపూర్ భూములు ప్రైవేట్ వ్యక్తులవని, ఒక్కొక్కరికి 3 ఎకరాల చొప్పున ఉందని, వారి పేరున మ్యుటేషన్ చేయాలంటూ సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ 2012లో ప్రభుత్వం పలు అప్పీళ్లు దాఖలు చేసింది. వాటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు. 1961 డిసెంబరు 13న తహసీల్దార్ లావణి నిబంధనల కింద తాత్కాలిక పట్టా మంజూరు చేశారని ప్రైవేట్ వ్యక్తులు చెబుతున్నారని ఆ ప్రకారం వీరికున్న పట్టాకు సొంతంలేదన్నారు.తాత్కాలిక పట్టా మంజూరు చేశారని : నిబంధనల్లో తాత్కాలిక పట్టా అన్న నిబంధనే లేదని పేర్కొన్నారు. 1961 డిసెంబరు 13న తహసీల్దార్ పట్టా ఇచ్చినట్లు చెబుతుండగా డిసెంబరు 21న సంతకం చేశారని అందువల్ల ఆ పట్టాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఆ సందేహాలను నివృత్తి చేయడంలో ప్రైవేట్ వ్యక్తులు విఫలమయ్యారని తెలిపారు. ముందు పట్టాలు సిద్ధం చేశారని ఆ తర్వాత తహసీల్దార్ సంతకం చేశారని కింది కోర్టు ఇచ్చిన వివరణ ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ప్రకారం భూములపై హక్కులను వారే రుజువు చేసుకోవాల్సి ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు.లావణి నిబంధన కింద పట్టా జారీ : 1956లో అసైన్డ్ భూముల కేటాయింపునకు ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చిందన్న హైకోర్టు, అవి అమల్లో ఉండగా 1961లో అమలులో లేని లావణి నిబంధనల కింద పట్టా జారీ చేసే ప్రశ్నే ఉత్పన్నం కాదని వ్యాఖ్యానించింది. 1991లో హైదరాబాద్‌కి 10 మైళ్ల వరకు ఎసైన్‌మెంట్ నిషేధం ఉందని, కొండాపూర్ 10 మైళ్లలోపే ఉందని, అందువల్ల ఆ నిషేధం ఉండగా పట్టా జాగా చేసే అవకాశం లేదన్నారు. కొత్త అసైన్మెంట్ విధానం వచ్చినా లావణి నిబంధనలు అమలు కాలేదని కింది కోర్టు పేర్కొందని, గత ఉత్తర్వులను రద్దు చేస్తూ వచ్చిన నిబంధనలను అర్థం చేసుకోవడంలో విఫలమైందని హైకోర్టు అభిప్రాయపడింది.సరైన ఆధారాలు చూపడంలో విఫలం : భూములన్నీ 1991 నుంచి తమ పూర్వీకులు, తమ ఆధీనంలోనే ఉన్నాయన్న ప్రైవేట్ వ్యక్తుల వాదనకు సరైన ఆధారాలు చూపడంలో విఫలమయ్యారని న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పేర్కొన్నారు. 1988–89 నుంచి ప్రభుత్వ స్వాధీనంలోనే ఉన్నట్లు అధికారులు ఆధారాలు చూపారని ప్రస్తుతం భూముల్లో చంద్రరాజేశ్వరరావు ఫౌండేషన్‌కు 6, ఆర్టీఏకి 5, ఆర్టీసీకి 10, మరో ట్రస్ట్‌కి 5, బిబీనినవర్గాల కాలనీకి 10 ఎకరాలు శ్మశానం కోసం 3 ఎకరాలు కేటాయింపు జరిగిందని తెలిపారు.ఎలాంటి ఆధారాలు లేవని హైకోర్టు స్పష్టం : ప్రస్తుతం మరో 10.19 ఎకరాలు మిగిలి ఉందని అధికారులు చెబుతున్నందున భూములు ప్రైవేట్ వ్యక్తుల స్వాధీనంలో ఉన్నాయనేందుకు ఏ ఆధారం లేదని స్పష్టంచేశారు. భూములన్నీ ప్రభుత్వానికే చెందుతాయంటూ కలెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ తీర్పులిచ్చారు. అందులో 36 ఎకరాలకి కొనుగోలు ఒప్పందం చేసుకున్నామంటూ కాసాని జ్ఞానేశ్వర్, కుటుంబసభ్యులు, మరో రెండు ప్రైవేట సంస్థలు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్లను న్యాయమూర్తి కొట్టేశారు. సివిల్ కోర్టులో సూట్ వేసినప్పుడు కనీసం ఒప్పందం చేసుకున్నట్లు ఎక్కడా పిటిషనర్లు పేర్కొనలేదన్నారు.

# నిరాశ మిగుల్చుతున్న ఇందిరమ్మ క్యాంటీన్లు




హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో నివాసం ఉండే పేదలు, రోజు వారి కూలీలకు తక్కువ ధరకే కడుపు నిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచింది. మధ్యాహ్నం భోజనం, ఉదయం అల్పాహారం ఏదైనా సరే ఇక్కడ కేవలం 5 రూపాయలకే లభిస్తుంది. ఇప్పటికే మధ్యాహ్నం అందించే భోజనానికి మంచి ఆదరణ లభిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న తెలంగాణ సర్కార్.. మధ్యాహ్నం భోజనం మాదిరే ఉదయం టిఫిన్ కూడా రూ.5కే అందించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను తెరిచారు. రెండు రోజుల క్రితమే వీటిని ప్రారంభించారు. పేదల కడుపు నింపడం కోసం తీసుకువచ్చిన ఈ క్యాంటీన్లు.. వారికి మాత్రం నిరాశనే మిగుల్చుతున్నాయి. పాపం పేదవారు టిఫిన్ కోసం ఇందిరమ్మ క్యాంటీన్ వద్దకు వచ్చి.. అయిపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. క్యాంటీన్లు ప్రారంభమైన రెండో రోజే ఇలాంటి పరిస్థితి తలెత్తడం గమనార్హం.రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఇందిరమ్మ క్యాంటీన్లలో మొదటి రోజు పేదలకు నోరూరించే టిఫిన్లు రుచి చూపించారు. అయితే అది ఒక్క రోజు సంబురంగానే నిలిచింది. తొలి రోజు వచ్చిన వారందరికీ టిఫిన్లు అందించిన ఇందిరమ్మ క్యాంటీన్లలో రెండో రోజు రివర్స్ సీన్ కనిపించింది. మంగళవారం కేవలం ఒక్క టిఫిన్ మాత్రమే వడ్డించగా.. అది కూడా కేవలం 150 మందికే మాత్రమే వడ్డించారు. ఆ తర్వాత మూసేశారు. దీంతో ఉదయం 9 గంటలలోపు వచ్చిన వారికి టిఫిన్ దొరక్కపోవడంతో వారు నిరాశగా వెనుదిరిగారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రెండో రోజు ఇదే పరిస్థితి కనిపించింది. తక్కువ ధరకే టిఫిన్ చేద్దామని వచ్చిన వారు.. ఇందిరమ్మ క్యాంటీన్లు మూసి వేయడంతో నిరాశగా వెనుదిరిగారు. అయితే రోజుకు కనీసం రెండు టిఫిన్లు.. మధ్యాహ్నం భోజనంలో మరో కూర వడ్డిస్తే బాగుంటుందని జనాలు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ పోలీసులకు ఐబొమ్మ వార్నింగ్




రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు సినిమా పైరసీ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దేశంలోనే అతి పెద్ద సినిమా పైరసీ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఈ గ్యాంగ్ సినిమాలను ఎలా కాపీ చేస్తుంది.. డిజిటల్ శాటిలైట్లను కూడా వీరు ఎలా హ్యాక్ చేస్తారో సినీ ప్రముఖులకు వివరించారు. ఈ ముఠాలోని మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈక్రమంలో పోలీసులు పైరెటెడ్ వెబ్‌సైట్ ఐబొమ్మ కు కురీదా వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. దీనిపై స్పందిస్తూ ఐబొమ్మ నిర్వాహకులు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఇన్నాళ్లు సినీ నిర్మాతలను, హీరోలను బెదిరిస్తూ వచ్చిన ఈ సైట్ నిర్వాహకులు.. ఇప్పుడు ఏకంగా హైదరాబాద్ పోలీసులనే బెదిరిస్తూ.. నోట్ విడుదల చేయడం సంచలనంగా మారింది.ఇటీవల తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్.. ఐబొమ్మతో పాటు మరో 65 పైరసీ వెబ్‌సైట్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకుఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. దేశంలోనే అతి పెద్ద పైరసీ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ..పైరసీ కారణంగా కేవలం 2024 ఒక్క సంవత్సరంలోనే తెలుగు సినిమా పరిశ్రమకు సుమారు రూ.3,700 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. అలానే ఐబొమ్మ వంటి సైట్లు ఎలాంటి సాంకేతికత వాడినా.. వదిలిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ సంస్థల సాయం తీసుకుని మరీ అలాంటి వారిని పట్టుకుంటామని చెప్పుకొచ్చారు.చేస్తే మేము ఎక్కడ ఫోకస్ చేయాలో అక్కడ చేస్తాం. నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లకి మూవీ ప్రింట్ అమ్మిన తర్వాత.. దేని గురించి పట్టించుకోకుండా.. ఓటీటీల్లో ఎలా సొమ్ము చేసుకోవాలా అని ఆలోచిస్తున్నారని విమర్శించింది. అలానే అసలు హీరోలకు అంత భారీ రెమ్యునరేషన్లు.. విదేశాల్లో సినిమా షూటింగ్ చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించింది. దీనివల్ల బడ్జెట్ పెరుగుతుంది తప్ప వేరే లాభం లేదన్నది.బడ్జెట్ పెంచి దాన్ని రికవరీ చేయడానికి.. టికెట్ ధరలు పెంచడం వల్ల బాధపడేది మధ్యతరగతి వాళ్లే అని చెప్పుకొచ్చింది.

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !




హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదద్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు



## జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ

## ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు

**హైదరాబాద్,అక్టోబర్1:** తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలిసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళు ,, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు



## నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు

**విజయవాడ,అక్టోబర్1:** అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన



భగవంతుణ్ణి సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు.

# కొత్త టీచర్లకు 3 నుంచి శిక్షణ

- వారానికే కుదింపు.. ఆ తర్వాతే కౌన్సెలింగ్
- హాజరైనోళ్లకే ప్లేస్‌మెంట్ ఆర్డర్లు
- కమిషనర్ ఆదేశాలు
- ఏర్పాట్లలో సమగ్రశిక్ష అధికారులు



**అనంతపురం:** డీఎస్సీ-2025 ద్వారా ఎంపికైన కొత్త టీచర్లకు ఈనెల 3వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వనున్నారు. నియామక పత్రాలు అందజేసే సమయంలోనే అక్టోబరు 3నుంచి 13వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని విద్యాశాఖ కమిషనర్ షెడ్యూల్ ప్రకటించిన విషయం విదితమే. ముందే కౌన్సెలింగ్ నిర్వహించి, ప్లేస్‌మెంట్స్ ఇచ్చి 4 నుంచి 13 వరకు శిక్షణ ఉంటుందని మళ్లీ చర్చ సాగింది. దీనిపై కమిషనర్ విజయరామరాజు తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈనెల 3 నుంచి 10వతేదీ వరకు శిక్షణ ఉంటుందనీ, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈలెక్కన కొత్త టీచర్లకు వారంపాటే శిక్షణ ఉంటుందని స్పష్టమైంది. శిక్షణకు హాజరయ్యే కొత్త టీచర్లు డ్రస్‌కోడ్ తప్పనిసరిగా పాటించి, పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 11, 12 తేదీల్లో పాఠశాలలో ప్లేస్‌మెంట్లు కేటాయించడానికి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. 13వ తేదీన కొత్త టీచర్లు కేటాయించిన పాఠశాలల్లో జాయిన్ కానున్నారు. శిక్షణకు హాజరైన టీచర్లకే కౌన్సెలింగ్‌లో ప్లేస్‌మెంట్లు ఇస్తామని కమిషనర్ మెలిక పెట్టినట్లు విద్యాశాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. గైర్హాజరైన వారికి రాష్ట్రస్థాయిలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడ హాజరైన తర్వాతే ప్లేస్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్త టీచర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# శరవేగంగా పెన్షన్ల పంపిణీ



**అమరావతి, అక్టోబర్ 1:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 85 శాతం మేర పింఛన్ల పంపిణీ పూర్తి అయ్యింది. అత్యధికంగా అనంతపురం, విజయనగరం జిల్లాలో 90 శాతంపైగా పెన్షన్లను అందజేశారు. 63.50 లక్షల మందికి గాను ఇప్పటి వరకు 54.32 లక్షల మంది లబ్ధదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ల సొమ్మును అందజేస్తున్నారు. మరికాసేపట్లో విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పింఛన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీ చేయనున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించనున్నారు సీఎం. ఉదయం నుంచి సాయంత్రం వరకు దత్తి గ్రామంలో పలు ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ సమావేశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించనున్నారు. చిలకలూరిపేటలో పెన్షన్ల పంపిణీపల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పలు వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అప్పులు అప్పగించి వెళ్ళిపోయారని విమర్శించారు. చంద్రబాబు తన క్రెడిబుల్టీతో రాష్ట్రాన్ని నడుపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 45 వేల కోట్ల పెన్షన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ పంపిణీ జరుగుతున్న రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గించడం వలన ప్రతి కుటుంబానికి 15000 రూపాయలు ఆదా అవుతుందన్నారు. ట్రూ అప్ చార్జీలు రూ.923 కోట్లు ప్రభుత్వం తగ్గించిందన్నారు. పేద, రైతు, మధ్యతరగతి వారికి భారం పడకూడదని సంకల్పం తోటి చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎన్నికలకు పోయేవారికి ఈ సూపర్ సిక్స్ పథకాలు రోల్ మోడల్ కానుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అర్హులకు పెన్షన్ వచ్చేలా చేస్తాం: ఎంపీవిశాఖ జిల్లా వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఉత్తర నియోజక వర్గంలో పెన్షన్లను విశాఖ ఎంపీ శ్రీ భరత్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ.. జీవీఎంసీ పరిధిలో 44వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. కొంతమంది తమకు అర్హత ఉన్నా, పెన్షన్లు రావడం లేదని చెబుతున్నారన్నారు. వారి సమస్యలను పరిష్కరించి.. అర్హులందరికీ పెన్షన్లు వచ్చేలా కృషి చేస్తామని ఎంపీ వెల్లడించారు.

# దేశం అన్ని విధాలా ఎదగాలనే స్వదేశీ నినాదం



**విజయవాడ, అక్టోబర్ 1:** బీజేపీ ప్రభుత్వంలో భారత దేశ ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. స్వజాతి, స్వదేశీపై గౌరవ భావం కలిగేలా మోదీ పాలన, నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా ఆత్మ నిర్భర్ భారత్ అమలు చేస్తుందని చెప్పారు. 'అమెరికా.. మన దేశం మీద సుంకాల యుద్ధం, ఆంక్షలు ప్రకటించింది. మన దేశం అన్ని విధాలా ఎదగాలని మోదీ స్వదేశీ నినాదాన్ని తీసుకున్నారు' అని మాధవ్ తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా ఇదే స్వదేశీ ఉద్యమంలో మహనీయులు పాల్గొన్నారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఇతరుల ఆదేశాల మేరకు మన దేశంలో నిర్ణయాలు జరిగాయన్నారు. విదేశీ ఆలోచనలతో, విదేశీ కంపెనీలు ప్రోత్సహించారని. ఖాదీని పక్కన పెట్టడం వల్ల భారతదేశం బలహీన పడిందన్నారు. ప్రతి విషయంలో విదేశాలపై ఆధార పడే పరిస్థితికి తెచ్చారని విమర్శించారు. ఏ చిన్న పరికరం కావాలన్నా కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విధంగా చేశారన్నారు. కార్గిల్ యుద్ధం సమయంలో శవ పేటికలను కూడా విదేశాల నుంచి తెచ్చారని.. అప్పుడు వాజ్ పాయ్ వంటి వారు మన దేశంలోనే తయారు చేయాలని ఆదేశించారని.. ఆ తరువాత మోదీ పాలనలోనే భారత దేశం అన్ని విధాలా వృద్ధి చెందిందని చెప్పుకొచ్చారు. 2014 నుంచి మోదీ స్వాలంబన అడుగులు బలంగా వేశారన్నారు. అంతర్జాతీయ యోగా డేను జూన్ 21న ప్రపంచం మొత్తం జరిపేలా మోదీ చేశారని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, ఈజ్ ఆఫ్ డూయింగ్ ద్వారా అభివృద్ధికి బాటలు వేశారన్నారు. కుటీర పరిశ్రమలకు ప్రత్యేక ప్యాకేజీ లు కూడా ఇచ్చారని.. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ మనమే తయారు చేసి అనేక దేశాలకు ఎగుమతి చేశామని తెలిపారు. ఇతర దేశాలకు కూడా ఇచ్చి కోట్లాది ప్రజల ప్రాణాలను కాపాడామని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. షర్మిలపై ఫైర్. అలాగే షర్మిలపై మాధవ్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. షర్మిలకు ఆర్ఎస్ఎస్ అర్థమే తెలియదని వ్యాఖ్యలు చేశారు. మత విద్వేషాలు రెచ్చ గొట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆమె, భర్తతో కలిసి స్వయంగా మత మార్పిడిలు చేశారని.. అటువంటి ఆమెను ఏపీసీసీ అధ్యక్షురాలిగా చేశారంటూ దుయ్యబట్టారు. ఆలయాలు వద్దు మరగు దొడ్లు కట్టండి అని చెబుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లీంలు, క్రైస్తవులకు కూడా ఇలాగే చెప్పే సాహసం చేయగలరా అని ప్రశ్నించారు. హిందువులు సౌమ్యులు.. ఏదైనా అనొచ్చు అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మత రాజకీయాలు చేసేది వారే...నిందలు బీజేపీపై వేస్తారా అంటూ మండిపడ్డారు. బలవంతంగా చేసే మత మార్పిడిలను తప్పకుండా అడ్డుకుంటామని మాధవ్ స్పష్టం చేశారు.

# నన్ను టెర్రరిస్టులా చూశారు



**విజయవాడ :** రాజమండ్రి సెంట్రల్ జైలులో తనను ఒక టెర్రరిస్ట్ మాదిరిగా ట్రీట్ చేశారని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరితో మాట్లాడనివ్వలేదని.. సీసీ కెమెరాలతో నిఘా పెట్టి. విజయవాడ నుంచి మానిటరింగ్ చేశారని అన్నారు. అధికారులు కూడా తనతో మాట్లాడాలంటే భయపడే పరిస్థితి ఉండేదని. తనతో ఏ అధికారి కూడా మాట్లాడలేదని పేర్కొన్నా రు. ఏపీ లిక్కర్ స్కాంలో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిథున్ రెడ్డి తాజాగా జైలు నుంచి బెయిల్‌పై విడుద లయ్యారు. ఈ సందర్భంగా తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను అక్రమ కేసులతో అధైర్యపడలేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించిందని తెలిపారు. ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించిందేంటని ప్రశ్నిం చారు. పైశాచిక ఆనందం తప్ప ఇందులో మరేమీ లేదని విమర్శి ంచారు. నన్ను అరెస్టు చేసి నా తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారని చెప్పారు. దాదాపు రెండు నెలలకు పైగా జైలులో పెట్టారని.. చివరకు కోర్టు బెయిల్ మంజూరు చేశారని అన్నారు. తనను ఎంత ఇబ్బంది పెట్టినా సరే అధైర్యపడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. గతంలో 2014లోనూ తనపై కేసులు పెట్టి జైలులో పెట్టారని గుర్తుచేశారు. టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా మమ ల్ని వేధించడం మామూలే అని చెప్పారు. కష్టకాల ంలో తనకు అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఏమీ చేసినా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ముందుకువెళ్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనులను పక్కనపెట్టి.. డైవర్షన్ చేయడంలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపిం చారు. ఇక తాను బీజేపీలోకి వస్తున్న ప్రచారాన్ని మిథున్ రెడ్డి ఖండించారు. ఇవన్నీ టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారమేనని కొట్టిపారేశారు.

# సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు



**విజయవాడ:** నగరంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా (గురువారం) దసరా పర్విదనాన కార్నివాల్ నిర్వహిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఈ కార్నివాల్‌కు సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. మూడు వేల మంది కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మైసూరు ఉత్సవాల స్థాయిలో విజయవాడ ఉత్సవాలు నిర్వహించామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, ఉత్సవాలకు లక్షలాది మంది తరలివచ్చారని వివరించారు. విమర్శకుల నోర్లు మూయించేలా తక్కువ సమయంలోనే భారీ ఏర్పాట్లు చేశామని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. పున్నమిఘాట్, గొల్లపూడిలో ఎగ్జిబిషన్, తుమ్మలపల్లిలో సంప్రదాయ నృత్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిచోటా ప్రజల నుంచి విశేష ఆదరణ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది ఇంతకంటే రెట్టింపు స్థాయిలో విజయవాడ ఉత్సవాలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. మైసూరు ఉత్సవాల తరహాలో అమ్మవారి ఆశీస్సులతో ఉత్సవాలు కొనసాగుతున్నాయని శివనాథ్ వివరించారు. నిర్మాత సుంకర అనిల్‌అనంతరం విజయవాడ ఉత్సవాలపై నిర్మాత సుంకర అనిల్ మాట్లాడారు. విజయవాడకు ఏదొకటి చేయాలనే ఆలోచన తనకు ఉందని చెప్పుకొచ్చారు. ఉత్సవాలలో తాను భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వర్షాలు పడినా.. ప్రజల ఆదరణ మాత్రం తగ్గలేదని తెలిపారు. సినీ, సాంస్కృతిక రాజధానిగా విజయవాడ ఒక వెలుగు వెలిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆస్థాయిలో మళ్లీ గత వైభవం తెచ్చేలా విజయవాడ ఉత్సవ కార్యక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని స్పష్టం చేశారు. నాలుగు ప్రదేశాలలో ఉత్సవాలు జరగడం ఎక్కడా లేదని వివరించారు. అన్ని చోట్లా ప్రజలు తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. రేపు సాయంత్రం నిర్వహించే కార్నివాల్, ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముత్తవరపు మురళీ కృష్ణ.విజయవాడలో చాలా సంవత్సరాలుగా ఎగ్జిబిషన్లు లేవని ఉత్సవ కమిటీ చైర్మన్ ముత్తవరపు మురళీ కృష్ణ తెలిపారు. సినిమాలు తప్ప ప్రజలకు ఎటువంటి ఎంజాయ్‌మెంట్ లేదని పేర్కొన్నారు. అందుకే విజయవాడ వైబ్రంట్ పేరుతో ప్రజల్లో ఉత్సాహం తీసుకురావాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారుల సహకారంతో విజయవాడ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాలతో ప్రజల్లో కూడా ఒక వైబ్ వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కార్నివాల్ విజయవాడలో ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేశామని పేర్కొన్నారు. వేలాది మందితో జరిగే ఈ కార్నివాల్ అద్భుతంగా ఉండబోతుందని మురళీ కృష్ణ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
# డిజిటల్ బుక్ పేరుతో వైసీపీ బెదిరింపులు




**రామగిరి(అనంతపురం):** డిజిటల్ బుక్ పేరుతో వైసీపీ బెదిరింపులకు దిగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నియోజక వర్గంలోని పలువురు లబ్ధిదారులకు వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 23 మంది లబ్ధిదారులకు రూ.28.06 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... డిజిటల్ బుక్కుల పేరుతో అధికారులను, పోలీసులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వారు ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధిచెబుతారని అన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ బెదిరింపులు, దౌర్జన్యాలతో పాలన సాగించిన వైసీపీ ఇంకా ఆ ధోరణి మాన లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జింకా సూర్యనారాయణ, షేక్షావలి నాయుడు, రాగేమురళీ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, నాగేంద్రరెడ్డి, నరసింహులు, బాలరాజు, జగదీష్, గోపాల్, రవి, ఆది, ముత్యాలు, నరేష్, శశాంక చౌదరి, ఓబులపతి, రాజారమేష్, అక్కులన్న ఆనంద్, బాబా, తిక్కస్వామి చిరంజీవి, ఉస్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యేల వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చించే అవకాశం



**అమరావతి:** చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహిం చను న్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించనున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశాని ర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబ ంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

# ఇంద్రకీలాద్రిపై పదవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు



**విజయవాడ, అక్టోబర్ 1:** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి మహోత్సవాలు నేటితో పదవ రోజుకు చేరుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ... పదవ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మను దర్శించ ుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. దుర్గమ్మ దర్శనానికి రెండు గంటల సమయం పడుతోంది. జై దుర్గా జై జై దుర్గా అన్న నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. నవరాత్రి మహోత్సవాల్లో వివిధ రూపాల్లో ఉన్న అమ్మవారి దర్శనం కోసం భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. ముఖ్యంగా అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం రోజున ఇంద్రకీలాద్రి భక్తులతో కిలకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో భక్తులకు మంచి నీరు, పండ్లను అందజేశారు. ప్రతీరోజు ఒక్కో అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ధికి సిటీ నెట్ సహకారం



**అమరావతి, అక్టోబర్ 1:** రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దక్షిణ కొరియాలో మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. స్మార్ట్ సిటీల నిర్మాణం అధ్యయనం, రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాలో మంత్రి పర్యట ిస్తున్నారు. నాలుగవ రోజు పర్యటనలో భాగంగా సియోల్ సమీపంలో జరుగుతున్న స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పో 2025ను మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సందర్శించారు. వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ మెట్రోపా లిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఎక్స్ పోను మంత్రి సందర్శిం చారు. ఫ్యూచర్ సిటీస్‌లో (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) థీమ్‌తో ఎక్స్ పో జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 200 నగరాల నుంచి 300 ప్రముఖస్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ కంపెనీలు, 60000 వేల మంది హాజరయ్యారు. భవిష్యత్ స్మార్ట్ సిటీల నిర్మాణం, సుస్థిర ప్రజా జీవనంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలని దానిపై ఎక్స్ పో స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ నిర్వహించారు. ఈ సందర్భం గా సిటీ నెట్ సీఈవో చాంగ్ జే బక్ తో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. సుస్థిరమైన పట్టణాభివృద్ధిలో సవాళ్లను అధిగమించేందుకు సిటీ నెట్ పనిచేస్తోంది. ఈ క్రమంలో పర్యావరణహితమైన సంపూర్ణ పట్టణాభివృద్ధి విషయంలో ఏపీకి సహకరించాలని ఈ సందర్భంగా సిటీ నెట్ నిర్ణయించింది.

# ఢిల్లీ బాబా వాట్సాప్ చాట్‌లో షాకింగ్ విషయాలు



**ఢిల్లీ :** ఢిల్లీ బాబా చైతన్యానంద సరస్వతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఢిల్లీ వసంత్‌కుంజ్‌లో ఉన్న శ్రీ శారదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ విద్యార్థినులను వేధించిన ఆరోపణలపై చైతన్యానందను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణలో భాగంగా చైతన్యానంద వాట్సాప్ చాటింగ్‌ను పరిశీలించగా.. దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దుబాయ్ షేక్ శారీరక అవసరాలు తీర్చేందుకు తన ఆధీనంలోని విద్యాసంస్థకు చెందిన విద్యార్థినితో చైతన్యానంద మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది.ఢిల్లీ బాబా చైతన్యానంద సరస్వతి కేసులో షాకింగ్ వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. విద్యార్థినులను లైంగికంగా వేధించిన సదరు బాబాను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో పలువురు యువతుల ఫొటోలతో పాటూ సిబ్బంది, విద్యార్థినులతో జరిపిన వాట్సాప్ చాట్ బయటపడింది. ఆ చాటింగ్‌లో చైతన్యానంద సరస్వతి.. దుబాయ్ షేక్‌కు శారీరక అవసరాలు తీర్చేందుకు తన ఆధీనంలోని విద్యాసంస్థకు చెం దిన విద్యార్థినితో మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది. అందులో చాటింగ్ ఈ విధంగా ఉంది.

# మీరే పీఎం అయితే ఒవైసీ ఆసక్తికర సమాధానం



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌కు గట్టి సమాధానం చెప్పేందుకు వచ్చిన అవకాశాన్ని భారత ప్రభుత్వం జారవిడుచుకుందని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. పాక్ ఉగ్రచర్యకు గట్టి ప్రతీకారం తీర్చుకోవాలనే సెంటిమెంట్ ప్రజల్లో బలంగా ఉందని, అయితే ఉగ్రదాడి అనంతరం చేపట్టిన మిలటరీ ఆపరేషన్‌ను ముగించడంతో మంచి అవకాశాన్ని కేంద్ర జారవిడుచుకుందని బుధవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఉన్నారు. ఈ క్రమంలో ఊహాజనిత ప్రశ్న ఒకటి ఒవైసీకి ఎదురైంది.మీరే ప్రధాని అయితే..మీరే ప్రధాని అయి ఉంటే పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఎలాంటి చర్య తీసుకునేవారని మీడియా అడిగిన ప్రశ్నకు ఒవైసీ సూటిగా స్పందించారు. 'వాస్తవానికి అనుగుణంగానే నేను వ్యవహరిస్తాను. మా లక్ష్యం కేవలం అధికారంలో కూర్చోవడం, మంత్రులు కావడం కాదు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం గట్టి సమాధానం చెప్పే మంచి అవకాశాన్ని మనం జారవిడుచుకున్నామని ఒక భారతీయుడిగా నేను గట్టిగా చెప్పగలను' అని అన్నారు.ఎందుకు ఆపేశారు?ఆపరేషన్ ఎందుకు ఆపేశారని ప్రశ్నించినప్పుడు... 'ఎందుకు ఆపేశారో నిజంగా నాకు తెలియదు. యుద్ధం తరహా పరిస్థితి నెలకొంది. అకస్మాత్తుగా ఆపరేషన్ ఆపేశారు. నేను చాలా ఆశ్చర్యానికి గురయ్యాను. యావద్దేశం నిర్ణయాత్మక స్పందన తెలియజేసేందుకు రెడీగా ఉంది. పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పాలని కోరుకుంది. మళ్లీ అలాంటి అవకాశం రాదు. ప్రభుత్వం మంచి అవకాశాన్ని వదులుకుంది. ఇప్పుడు కేవలం పార్లమెంటులో కూర్చుని, పీఓకేను ఎలా తిరిగి రాబట్టుకోవాలనే దానిపై మాట్లాడుకోవాలి' అని ఒవైసీ అన్నారు.కాగా, పహల్గాం ఉగ్రదాడికి స్పందనగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, తాత్కాలిక విరామం ఇచ్చినప్పటికీ ఆపరేషన్ సింధూర్ ఆగిపోయినట్టు కాదని, ఇది కొనసాగుతూనే ఉంటుందని ప్రభుత్వం ఇటీవల పలుమార్లు ప్రకటించించింది. 2025 ఏప్రిల్ 22న పహల్గాం దాడిలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అమానుషంగా బలి తీసుకున్నారు. ఇందుకు ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్'తో పాక్‌లోకి భారత బలగాలు దూసుకెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. డ్రోన్లు, క్షిపణులతో జమ్మూకశ్మీర్‌లోని జనవాసాలు లక్ష్యంగా పాక్ దాడులకు పాల్పడగా భారత్ దీటుగా స్పందించింది. దీంతో పాక్ చేతులెత్తేసింది. కాల్పుల విరమణ ప్రతిపాదనతో ముందుకు రావడంతో భారత్ అంగీకరించింది.

# రన్నింగ్ ఫ్లైట్‌లో బూతు దండకం



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ నుంచి లక్నో కు బయలుదేరిన విమానం రన్నింగ్‌లో ఉంది. ఓ ప్రయాణికుడు ఫోన్‌లో ఓ మహిళను దూషిస్తూ బూతు దండకం చదువుతున్నాడు. దాంతో ఓ మహిళా ప్రయాణికురాలు అభ్యంతరం తెలిపింది. దాంతో అతడు ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఆ విమానంలోనే ఉన్న ఓ ఎమ్మెల్యే ఇది గమనించి సదరు వ్యక్తిని ప్రశ్నించాడు. దాంతో అతడు ఎమ్మెల్యేను సైతం నెట్టేసి దురుసుగా ప్రవర్తించాడు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు లక్నోలో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం ఎయిరిండియా విమానం %ూ×%-837 ఢిల్లీ నుంచి లక్నోకు బయలుదేరింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ స్థానంలోని గౌరీగంజ్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రాకేశ్ ప్రతాప్‌సింగ్ కూడా ఆ విమానంలో ఉన్నారు. విమానం టేకాఫ్ అయిన తర్వాత ఓ ప్రయాణికుడు ఫోన్‌లో గట్టిగా అరుస్తూ బూతులతో ఎవరో మహిళను దూషిస్తున్నాడుయితే అతడి వెనుకే ఉన్న ఓ మహిళా ప్రయాణికురాలు అభ్యంతరం తెలిపింది. చిన్నగా మాట్లాడాలని రిక్వెస్ట్ చేసింది. దాంతో సదరు ప్రయాణికుడు ఆగ్రహంతో ఊగిపోయాడు. మహిళా ప్రయాణికురాలితో వాగ్వాదానికి దిగాడు. ఇది గమనించిన ఎమ్మెల్యే అతడిని మందలించాడు. చిన్నగా మాట్లాడాలని సూచించాడు. ఎందుకు అరుస్తున్నావని ప్రశ్నించాడు.దాంతో అతడు ఎమ్మెల్యేపై కూడా తిరగబడ్డాడు. నీకేం సంబంధం అంటూ నెట్టేశాడు. అసభ్యపదజాలంతో దూషించాడు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు లక్నో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడు ఫతేపూర్ జిల్లాకు చెందిన సమద్‌గా పోలీసులు గుర్తించారు.

# హీరో విజయ్ సభకు అడిగిన దానికంటే అదనపు భద్రత

- విద్యుత్ సరఫరా ఆపలేదు ఫ అనుమతికి మించి భారీగా జనం
- మీడియా సమావేశంలో ఉన్నతాధికారులు




**చెన్నై:** కరూర్‌లో టీవీకే అధినేత విజయ్(ప్రచారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సరైన భద్రత కల్పించలేదని, విద్యుత్ సరఫరాను నిలిపేశారని, ఉద్దేశపూర్వకంగా ప్రచారమార్గంలో అంబులెన్సులను నడిపారంటూ వస్తున్న విమర్శలకు ప్రభుత్వ ఉన్నతాధికారులు సమాధానం చెప్పారు. సచివాలయంలో మంగళవారం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అముద, ఆరోగ్యశాఖ కార్యదర్శి సెంథిల్‌కుమార్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సామాజిక మాధ్యమాల్లో రేగుతున్న ప్రతి సందేహానికి వారు వీడియో ఆధారంగా సమాధానాలిచ్చారు.అదనపు భద్రత ఏర్పాటు చేశాంటీవీకే నిర్వాహకులు విజయ్ ప్రచారానికి 10 వేల మంది వస్తారని పోలీసులకు చెప్పి అనుమతి పొందారని, అయితే గతంలో ఆయన సభలకు వచ్చిన జనాన్ని బట్టి తాము 20 వేల మంది వస్తారని ఊహించి పోలీసు భద్రత కల్పించామని పేర్కొన్నారు. సాధారణంగా 50 మందికి ఒక పోలీసు చొప్పున ఏర్పాటు చేస్తామని, కానీ కరూర్‌లో 20 మందికి ఒక పోలీసు చొప్పున నియమించామన్నారు. ఆ సభకు సుమారు 27,000 మంది హాజరయ్యారన్నారు. పోలీసులు లేకపోతే తాను ఇక్కడకు రాలేనని సాక్షాత్తు విజయే ఆ రోజు సభలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు.పార్టీ అధ్యక్షుడి వెంట వచ్చిన కార్యకర్తలు, అప్పటికే సభ జరిగే ప్రాంతంలో వున్న అధిక ప్రజల కారణంగా రద్దీ ఏర్పడిందని వివరించారు. విజయ్ వాహనానికి దారిచ్చే సమయంలో రద్దీ మరింత అధికమైందన్నారు. విజయ్ ప్రచార వాహనాన్ని ఆపాలని అక్కడున్న పోలీసు అధికారులు కోరారని, అందుకు అంగీక రించలేదన్నారు. ప్రచారంలో విజయ్ మాట్లాడుతున్న సమ యంలో కరెంటు ఆపలేదన్నారు. జనరేటర్ రూమ్‌లోకి పెద్దసం ఖ్యలో ప్రజలు చొరబడడంతో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేశామన్నారు. ప్రజలు ఉదయం నుంచే అక్కడ వేచి ఉన్నారని, వారికి కనీసం మంచి నీరు కూడా అందలేదని వివరించారు.కరూర్ ప్రభుత్వాసుపత్రి లో 28 మృతదేహాలు ఉంచేందుకే అవకాశం ఉందని ఆరోగ్యశాఖ కార్యదర్శి తెలిపారు. స్థలాభావం కారణంగా, త్వరత్వరగా మృతదేహాలు అప్పగించాలని భావించి రాత్రి సమయంలో పోస్టుమార్టం నిర్వహించామని, బంధువులు కోరిక మేరకే మృతదేహాలను వెంటనే అప్పగించామని వారు స్పష్టం చేశారు.అంబులెన్స్‌లు టీవీకే ఏర్పాటు చేసినవే..కరూర్ ఘటన జరిగిన కొద్ది సేపటికే అన్ని అంబులెన్స్‌లు ఎలా వచ్చాయనే అనుమానాలకు కూడా అధికారులు సమాధానం ఇచ్చారు. "కరూర్ సభకు టీవీకే వారే 5 అంబులెన్స్ లు ఏర్పాటుచేశారు. విజయ్ వచ్చిన తర్వాత మరో రెండు అంబులెన్స్‌లు వచ్చాయి. ప్రభుత్వానికి చెందిన ఆరు అంబులెన్స్‌లు వివిధ ప్రాంతాల్లో ఉంచాం. ప్రమాదం జరిగిందనే సమాచారం అందగానే వాటిని కూడా అక్కడకు పంపించాం. ప్రభుత్వ అంబులెన్స్‌ల కన్నా టీవీకే సిద్ధం చేసిన అంబులెన్స్‌లే ఘటనా స్థలికి ముందుగా వెళ్లా యి. తొలి పిలుపు 7.15 గంటలకు వచ్చిన నేపథ్యంలో, రెండో పిలుపుతో 7.23 గంటలకు అంబులెన్స్‌లు పంపాం. రాత్రి 7.45 నుంచి 9.45 గంటల వరకు వరుసగా అంబులెన్స్‌ల ద్వారా బాధితులను తరలిస్తూనే వున్నాం" అని వివరించారు.

# డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు పుతిన్ ప్రధాని మోదీతో భేటీ



**ఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ () త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. గతేడాది మాస్కో పర్యటన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ) ఆహ్వానం మేరకు.. పుతిన్ భారత పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన ఇండియా టూర్ తేదీలు ఖరారైనట్లు తెలుస్తోందిజాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుతిన్ భారత పర్యటన తేదీలు ఖరారు చేస్తున్నట్లు అప్పట్లో ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది డిసెంబర్ 5-6 తేదీల్లో పుతిన్ న్యూఢిల్లీలో పర్యటించనున్నట్లు తాజా సమాచారం. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ భేటీ కానున్నారు. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా భారీగా టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఈ టారిఫ్‌లతో అమెరికా-భారత్ మధ్య దూరం పెరుగుతుండగా.. భారత్-రష్యా మధ్య బంధం మరింత బలపడుతోంది. ఈ క్రమంలో పుతిన్ భారత్ పర్యటన ఆసక్తికరంగా మారింది.

# రగులుతున్న కరూర్ విమర్శలు, ప్రతివిమర్శలు



**కరూర్ :** ఇటీవల 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధినేత విజయ్ కరూర్(పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, పలువురు గాయపడిన వ్యవహారం రాష్ట్రంలో ఇంకా నిప్పు రాజేస్తూనే వుంది. ఈ దుర్ఘటన ద్వారా లబ్ధి పొందేందుకు అన్ని పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలు పన్నుతుండడంతో మరిన్ని కొత్త వివాదాలకు కారణమవుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని టీవీకే ఆరోపిస్తుండగా, ఆ పార్టీ ఉద్దేశపూర్వక ఆలస్యమే అసలు కారణమని అధికార పార్టీ ఆరోపిస్తుంది. దీంతో విమర్శలు, ప్రతివిమర్శలు, ఘటనకు కారణమైన వారుగా భావిస్తున్న వ్యక్తుల అరెస్టులు, దీనిపై ఆగ్రహావేశాలతో యావత్ రాష్ట్రం ఒకరకమైన ఉక్కపోతకు గురవుతోంది. మరోవైపు ఈ ఘటనపై నిజానిజాలు తెలుసుకునేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఏర్పాటు చేసిన ఎనిమిదిమంది ఎంపీల బృందం మంగళవారం కరూర్ వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, మృతుల కుటుంబాలను ఓదార్చింది. ఈ మొత్తం వ్యవహారంలో ఎప్పుడు ఏ కొత్త విషయం వెలుగులోకి వస్తుందోన్న ఉత్కంఠ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.టీవీకే నాయకులకు 14వ తేది వరకు రిమాండ్‌కరూర్ విషాద ఘటనకు సంబంధించి పోలీసులు అరెస్ట్ చేసిన టీవీకే కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మదియళగన్, పౌన్‌రాజ్‌లకు 15 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ కరూరు కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఈ వ్యవహారంలో ఏ పత్రాలనూ అంగీకరించలేమని, తన మనస్సాక్షి ఆధారంగా ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారుముందస్తు బెయిలుకు బుస్సీ ఆనంద్, నిర్మల్ కుమార్‌కరూర్ ఘటనలో ముందస్తు బెయిలు కోరుతూ టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్ మద్రాసు హైకోర్టులో మంగళవారం పిటిషన్లు దాఖలుచేశారు. కరూర్ సభలో జరిగిన తొక్కిసలాట ఘటనకూ, తమకు ఎలాంటి సంబంధం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేగాక పోలీసుశాఖ తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించిందని, ప్రభుత్వ యంత్రాంగం తప్పులు దాచిపెట్టి, తమపై కేసు నమోదుచేసిందని ఆరోపించారు.కరూర్ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు తెలుసుకునేందుకు ఎంపీ హేమమాలిని నేతృత్వంలో 8 మంది ఎంపీల బృందం మంగళవారం ఉదయం ఢిల్లీ నుంచి కోయంబత్తూరు చేరుకుని, అక్కడి నుంచి కారులో ఘటనా స్థలికి బయలుదేరింది. మార్గమధ్యంలో ఎంపీల కార్లు ఒకదానివెంట మరొకటి వెళ్తూ ఢీకొన్నాయి. ఈ ఘటనలో హేమమాలిని ప్రయాణిస్తున్న కారు ముందు భాగం దెబ్బతింది. అయితే అదృష్టవశాత్తు ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.కరూర్ ఘటనపై సామాజిక మాధ్యమాల్లో అసత్య కథనాలు పోస్ట్ చేశారంటూ 25 మందిపై చెన్నై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదుచేశారు. వారిలో పెరుంబాక్కంకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సహాయం (38), టీవీకే సభ్యుడు మాంగాడుకు చెందిన శివనేశ్వరన్ (36), టీవీకే నాయకుడు ఆవడికి చెందిన శరత్‌కుమార్ (32)లను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి, మిగిలిన 22 మంది కోసం గాలిస్తున్నారు. అరెస్ట్ చేసిన ముగ్గురిని చెన్నై కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి 15 రోజుల రిమాండ్ విధించడంతో వారిని చెంగల్పట్టు జైలుకు తరలించారు.విజయ్ పర్యటన కోసం స్థలాలను ఎంపిక చేయాలంటూ పోలీసులకు వినతి పత్రాలను ఇవ్వడాన్ని వాయిదా వేసుకోవాలని టీవీకే నేతలకు విజ్ఞప్తి చేసింది. నిజానికి విజయ్ తదుపరి ప్రచారం ఈ నెల 4న వేలూరు, రాణీపేట జిల్లాల్లో జరగాల్సివుంది. ఇందుకోసం ఆయా జిల్లాల నేతలు పోలీసుల అనుమతి కోరుతూ లేఖలు ఇవ్వాల్సివుంది. అయితే ఆ వ్యవహారాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని టీవీకే సూచించింది.'విప్లవం సృష్టించాలంటూ' సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన టీవీకే నిర్వాహకుడు ఆదవ్ అర్జునన్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. కరూరు విషాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఆదవ్ అర్జున తన ఎక్స్ పేజీలో.... 'రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తుంటే కొడతారు... సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తేనే అరెస్ట్ చేస్తారు. పోలీసులు పాలక వర్గానికి సేవకులుగా మారితే, వారిని సరిచేసే మార్గం యువత విప్లవం ద్వారానే సాధ్యం. ప్రస్తుత యువత కలసి అధికారులకు వ్యతిరేకంగా విప్లవం సృష్టించి చూపాలి.

# డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి




**గాజా:** గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం రెండేళ్లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజా లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఆకలి కేకలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. సంపూర్ణంగా గాజా మొత్తం కరవు పరిస్థితి ఏర్పడింది. ఆహారం దొరక్క గాజా వాసులు ఆకలితో అల్లాడిపోతున్నారు. కొన్ని దేశాలు గాజాపై ఆహారం జార విడ ్ర అది అందరికీ అంగట్లేదు. చాలా మంది ఆకలికి అలమటిస్తున్నారు. దీంతో కుటుంబం కడుపు నింపేందుకు మహిళలు తమ శరీరాలను తాకట్టుపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేలకలు.. గాజాలో మరో చీకటి కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలను ఆహారం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు దర్జాగా బతికిన కుటుంబాలు సైతం ఆహారం కోసం రోడ్డుపై ఆర్తనాదాలు చేస్తున్నాయి. దీంతో ఐక్యరాజ్యసమితితోపాటూ పలు స్వచ్ఛంద సంస్థలు గాజాలో మానవతా సాయం అందిస్తున్నాయి. సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ పౌరులకు ఆహారం, దుస్తులు, మెడిసిన్స్ సరఫరా చేస్తున్నాయి. అయితే, మానవతా సాయం చేసేందుకు వచ్చిన కొందరు వేధింపులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

# 20ఏళ్లుగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయని సీఎం నీతీశ



**బిహార్:** బిహార్ సీఎంగా 2005 నుంచి జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ కొనసాగుతున్నారు. 2014-15 మధ్య కొన్ని నెలలు మినహా మిగతా 20 ఏళ్లు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై ఆయనే కూర్చున్నారు. కానీ ఆయన రెండు దశాబ్దాల కాలంలో ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా ఎన్నికై సీఎం పీఠాన్ని అధిరోహిస్తున్నారు. మరికొద్ది నెలల్లో బిహార్?లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి కూడా నీతీశ్ పోటీ చేసే అవకాశం లేదు. దీంతో సీఎం నీతీశ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి భయపడుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే ముఖ్యమంత్రి పదవి చేపట్టబోయే వ్యక్తిని ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో నీతీశ్ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎందుకు దిగడం లేదుతన రాజకీయ జీవితంలో ఎప్పుడైనా ఎమ్మెల్యేగా గెలిచారా భయపడుతున్నారాతొలిసారే ఎదురుదెబ్బలోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ చేపట్టిన ఉద్యమం ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు నీతీశ్ కుమార్. పట్నా ఇంజినీరింగ్ కళాశాల నుంచి ఇంజినీరింగ్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత విద్యుత్ శాఖలో కొంతకాలం పనిచేశారు. ఆపై ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన మొదట 1977లో జనతా పార్టీ టికెట్?పై హర్నాట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయగా ఓడిపోయారు. 1980లో అదే స్థానంలో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 1985లో లోక్?దళ్ టికెట్?పై పోటీ చేసి తొలిసారి జయకేతనం ఎగురవేశారు. 1985 తర్వాత ఆయన ఎప్పుడూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. అయితే, లోక్?సభ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కూడా అయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో జయకేతనంనీతీశ్ కుమార్ తొలిసారి 1989 సార్వత్రిక ఎన్నికల్లో బార్?లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. ఆ తరువాత 1991, 1996, 1998, 1999లో అదే స్థానం నుంచి జయకేతనం ఎగురవేశారు. 2004లో ఆయన బార్, నలంద అనే రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేశారు. బార్?లో ఓడిపోగా, నలందలో గెలిచారు. 2004 తర్వాత నీతీశ్ లోక్?సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయలేదు. మొత్తం తొమ్మిది ఎన్నికల్లో పోటీ చేసిన నీతీశ్ ఆరింట్లో గెలిచి, మూడింట్లో ఓటమి చవిచూశారు. మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఒకసారి విజయం సాధించారు. ఆరు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి గెలిచారు. 2004లో రెండు సీట్లలో పోటీ ఒక చోట ఓడిపోయారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటు ఉభయ సభలు ముఖ్యమైనవని రాజకీయ నిపుణుడు అరుణ్ పాండే తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజల నుంచి ఎన్నికైతే మంచిదని అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పుడు ఒక సంప్రదాయం స్థిరపడిపోయిందన్నారు. బీజేపీ నేత సుశీల్ కుమార్ మోదీ చాలా కాలం బిహార్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారని, కానీ ఆయన ఎప్పుడూ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. శాసనమండలి సభ్యుడిగా ఉండి డిప్యూటీ సీఎంగా కొనసాగారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ పదేళ్లు ప్రధానమంత్రిగా పనిచేశారని, ఆయన కూడా నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారని గుర్తు చేశారు.'ఆయన పేరు మీదే అనేక మంది అభ్యర్థులు గెలుపు, కానీ"'ప్రస్తుతం, నీతీశ్ కుమార్?తో పాటు బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కూడా శాసన మండలి సభ్యుడు. అనేక మంది ప్రముఖ నాయకులు ఎన్నికలలో పోటీకి దూరంగా ఉన్నారు. ఎందుకంటే వారి ఎన్నిక చాలా కష్టమవుతోంది. నీతీశ్ కుమార్ దీనిని అర్థం చేసుకుని ఎమ్మెల్సీగా ఎన్నికై సీఎం అవుతున్నారు. అనేక అసెంబ్లీ నియోజకవర్గాలలో జేడీయూ అభ్యర్థులు నీతీశ్ కుమార్ పేరు మీదనే ఎన్నికలలో గెలుస్తారు." అని రాజకీయ నిపుణుడు అరుణ్ పాండే తెలిపారు.ముఖ్యమంత్రి ప్రజల ప్రతినిధిగా ఉండాలని, కానీ నీతీశ్ కుమార్ శాసన మండలి ద్వారా సీఎం అవుతున్నారని రాజకీయ నిపుణుడు ప్రవీణ్ బాగి తెలిపారు. నీతీశ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతానని భయపడుతున్నారని ప్రవీణ్ బాగి ఆరోపించారు. 1977లో జనతా పార్టీ వేవ్ ఉన్న సమయంలో కూడా నీతీశ్ తన సొంత జిల్లాలో ఓడిపోయారని గుర్తు చేశారు. 1980 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నీతీశ్ ఓటమిపాలయ్యారని చెప్పారు. 1985లో ఆయన గెలిచినా, మొదటి రెండు ఎన్నికల్లో ఓడిపోవడం వల్ల ఆ భయం ఇంకా నీతీశ్ లో కొనసాగుతోందన్నారు.



# భారత్‌కు క్షమాపణలు చెప్పిన పీసీబీ చీఫ్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ భారత్‌కు క్షమాపణలు చెప్పారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇకపై కొత్తగా మొదలుపెట్టాలని అన్నారు. నఖ్వీ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ తర్వాత ట్రోఫీని తనతో తీసుకెళ్లారు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించిం. నఖ్వీ ఇంతకాలం మొండిగా ఉన్నారు, కానీ ఇప్పుడు దిగివచ్చారు. ట్రోఫీని తిరిగి ఇవ్వడంపై కూడా స్పంంచారు.నఖ్వీ మాట్లాడుతూ.. ఏసీసీ సమావేశంలో, “ఏం జరిగిందో జరగకూడదు, కానీ ఇప్పుడు మనం కొత్తగా ప్రారంభించాలి. సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వచ్చి ట్రోఫీని తీసుకెళ్లవచ్చు.” దుబాయ్‌లో మంగళవారం (సెప్టెంబర్ 30)న ఏసీసీ సమావేశం జరిగిం. ఇందులో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అంశాన్ని లేవనెత్తిం. ఆ తర్వాత నఖ్వీ క్షమాపణలు చెప్పారు. ఫైనల్‌లో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. నఖ్వీ చాలాసేపు ఎదురుచూశారు, కానీ టీమ్ ఇండియా ఆటగాళ్లు అంగీకరించలేదు. ఆ తర్వాత నఖ్వీ ట్రోఫీ, మెడల్ రెండింటినీ తీసుకుని వెళ్లిపోయారు.పాకిస్థాన్ నుంచి కూడా నఖ్వీకి కష్టాలు పెరుగుతున్నాయి. మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది నఖ్వీని వ్యతిరేకిస్తూ.. ఆయన ఒక పదవికి రాజీనామా చేయాలని అన్నారు. నఖ్వీ పీసీబీ చీఫ్‌గా ఉండటంతోపాటు పాకిస్తాన్ హోంమంత్రిగా కూడా ఉన్నారు. అఫ్రిది టెలికాం ఆసియా స్పోర్ట్‌తో మాట్లాడుతూ.. నఖ్వీ ఒక పదవికి రాజీనామా చేయాలి. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉం.మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ మాట్లాడుతూ.. క్షమాపణలు చెబుతున్నారా లేదా అనే వేరే విషయం. ట్రోఫీ అతని వ్యక్తిగత ఆస్తి కాదు, అతను ఎలా తీసుకెళ్లారు. ఔట్ అయితే బ్యాట్, బాల్ తీసుకుని వెళ్లినట్లుగా ఉంది ఇది.

# టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యేస్ట్ రేటింగ్స్

టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్‌లో ఈ ఫార్మాట్‌లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్ కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్‌లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్ సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఆసియా కప్‌లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్‌కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్‌ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్ ప్లేస్‌లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్‌లో 17 వికెట్లతో టాప్‌లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి



స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్‌తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్‌లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్‌తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్‌ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 200.00 స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్‌లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్‌తో 6 ఇన్నింగ్స్‌ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్‌లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీ లోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్‌తో భారత్‌ను విజేతగా

# ప్రాక్టీస్ సెషన్‌కు పలువురు ఆటగాళ్లు దూరం



ఆసియా కప్ 2025 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే వెస్టిండీస్‌తో రెండు టెస్టల సిరీస్‌కు సిద్ధమైంది. గురువారం(అక్టోబర్ 2) నుంచి అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌లో బరిలోకి దిగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం అహ్మదాబాద్ చేరిన భారత జట్టు ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఈ ఇంటెన్స్ ప్రాక్టీస్ సెషన్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ దూరంగా ఉన్నారు.ఆసియా కప్ 2025 ఫైనల్ ఆడిన ఈ ముగ్గురు ఆటగాళ్లు.. అలసటను తొలగించుకునేందుకు ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ప్రాక్టీస్ సెషన్‌ను పర్యవేక్షించాడు. మూడు గంటల పాటు సాగిన ఈ ప్రాక్టీస్ సెషన్ లైట్ వార్మప్‌తో మొదలైంది.ఆ తర్వాత ఫీల్డింగ్ ప్రాక్టీస్‌తో పాటు నెట్స్‌లో ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ నెట్స్‌లో స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్నారు. మిడిలార్డర్ బ్యాటర్లు సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ భారీ షాట్లు సాధన చేశారు. గిల్.. పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేశారు. ఈ ఇద్దరూ ఆటగాళ్లు భారత్-ఏ తరఫున.. ఆస్ట్రేలియా-ఏతో టెస్ట్ సిరీస్ ఆడారు. బౌలింగ్ రిథమ్‌ను అందుకునేందుకు శ్రమించారు. గంభీర్.. ఈ మ్యాచ్‌కు సంబంధించిన పిచ్‌ను పలుమార్లు పరిశీలించాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమ్ కాంబినేషన్‌ను ఎంపిక చేయడంపై గంభీర్ ఫోకస్ పెట్టాడు.ఆస్ట్రేలియా-ఏతో శతకం సాధించిన దేవదత్ పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. నితీష్ కుమార్ రెడ్డితో జట్టుకు బ్యాటింగ్‌తో పాటు అదనపు పేస్ ఆప్షన్ లభించనుంది. మరోవైపు వెస్టిండీస్ జట్టు వర్షం కారణంగా ఇండోర్ నెట్స్‌కే పరిమితమైంది. అరగంట మాత్రమే సాధన చేసింది. ఈ మ్యాచ్ పిచ్ కండిషన్స్ స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్నాయి. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు జడేజా కీలకం కానున్నాడు.

# క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

**• మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ**



తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్ క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హరీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు.ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా సిగ్గుగా అనిపించిందని, ఈతరం ఆటగాళ్లకు ఏమైందని కిర్మాణి వ్యాఖ్యానించాడు. ఆసియాకప్ లో జరిగినది విచారకరమైందని, ఈ విషయంపై స్పంంచాలని తనకు ఎన్నో మెసేజీలు వచ్చాయని పేర్కొన్నాడు. క్రికెట్ జెంటిల్మన్ గేమ్ అని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఈసారి ఆసియాకప్ నిర్వహణ వివాదాలకు గురైన సంగతి తెలిసిందే. పాక్ హోం మంత్రి, పీసీబీ ఛీఫ్, ఏసీసీ అధ్యక్షుడు అయిన మోహ్సిన్ నఖ్వి నుంచి కప్పును స్వీకరించబోమని, టీమిండియా తేల్చి చెప్పడంతో నఖ్వి ఆ కప్పును తన వెంట తీసుకెళ్లడం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యిం. తాజాగా జరిగిన ఘటనలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరుస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.



# శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ



2025 మహిళల వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్‌లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకపై టీమ్‌ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్ వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్‌జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్‌ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269-8 పరుగులు చేసిం. ఇక డక్‌వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్‌ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్ డౌన్‌లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు.ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్‌కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్‌ప్రీత్ కౌర్ (21 పరుగులు)

# పీసీబీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయండి

## మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ బాధ్యతల నుంచి మోహ్‌సీన్ నఖ్వీ తప్పుకోవాలని ఆ జట్టు మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు వైఫల్యం నేపథ్యంలో అఫ్రిది ఈ ప్రతిపాదన చేశాడు. పాకిస్థాన్ మంత్రిగా.. పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ న్యాయం చేయలేకపోతున్నాడని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపే ఛైర్మన్ కావాలని అఫ్రిది నొక్కి చెప్పాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు భారత్ చేతిలో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. భారత్‌తో ఆడిన మూడు మ్యాచ్‌లకు మూడింటిని పాకిస్థాన్ ఓడిపోయింది. ఫైనల్లో పోటీ ఇచ్చినా తొలి రెండు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా కూడా నఖ్వీ వ్యవహరిస్తున్నాడు. కీలక పదవుల్లో ఉన్న నఖ్వీ పూర్తిగా సలహాదారుపై ఆధారపడుతున్నాడని అఫ్రిది ఆరోపించాడు.పీసీబీ ఛైర్మన్, పాకిస్థాన్ మంత్రి అయిన మోహ్‌సిన్ నఖ్వీ సాబ్‌కు నా అభ్యర్థన, సలహా ఏంటంటే.. పీసీబీ ఛైర్మన్ బాధ్యతల నుంచి వీలైనంత త్వరగా తప్పుకోవాలి.



పీసీబీ అనేది పాకిస్థాన్ మంత్రిత్వ శాఖ కంటే పూర్తిగా భిన్నమైనది. కాబట్టి పీసీబీకి ఆయన దూరంగా ఉండాలి. పాకిస్థాన్ క్రికెట్‌కు ప్రత్యేక శ్రద్ధ, సమయం కేటాయించే వ్యక్తి అవసరం. నఖ్వీ పూర్తిగా సలహాదారులపైనే ఆధారపడుతున్నారు. ఈ సలహాదారులు ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారు. క్రికెట్ గురించి తెలియదని ఆయనే స్వయంగా చెప్పారు. కాబట్టి ఆట గురించి తెలిసిన వ్యక్తులను పీసీబీ ఛైర్మన్‌గా, సలహాదారులుగా నియమించాలి.’అని అఫ్రిది విజ్ఞప్తి చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీ సందర్భంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. అయితే ఈ ఘటనపై పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ అనవసర వివాదాన్ని సృష్టించాడు. మ్యాచ్ రిఫరీని తొలగించాలంటూ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. ఐసీసీ పట్టించుకోకపోవడంతో టోర్నీ నుంచి తప్పుకుంటామని బెదిరింపులకు దిగాడు. ఇక ఆసియా కప్ ఫైనల్ అనంతరం నఖ్వీ

# పోలీసులకు 'ఐబొమ్మ' వార్నింగ్

## మీరు మాపై ఫోకస్ చేస్తే.. మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది

తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టాన్ని కలిగిస్తున్న పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. ఇప్పటివరకు సినీ నిర్మాతలను, హీరోలను బెదిరిస్తూ వచ్చిన ఈ సైట్ నిర్వాహకులు, ఇప్పుడు ఏకంగా హైదరాబాద్ పోలీసులకే సవాల్ విసిరారు. తమపై దృష్టి సారిస్తే తాము కూడా పోలీసులపై దృష్టి పెట్టాల్సి వస్తుందంటూ బహిరంగంగా హెచ్చరించడం సంచలనం సృష్టిస్తోంది.






ఇటీవల తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (%ఖీజజ%), ఐబొమ్మ సహా 65 పైరసీ వెబ్‌సైట్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, దర్యాప్తు చేపట్టి ఒక పైరసీ ముఠాను ఛేదించి ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, ఐబొమ్మ వంటి సైట్లను ఎంతటి సాంకేతికత వాడినా వదిలిపెట్టేది లేదని, అంతర్జాతీయ సంస్థల సహకారంతో వారిని పట్టుకుంటామని గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

సీపీ చేసిన ఈ హెచ్చరికలపై ఐబొమ్మ నిర్వాహకులు స్పందిస్తూ ఒక లేఖ విడుదల చేశారు. "మీరు మాపై ఫోకస్ చేస్తే.. మేము మీపై ఫోకస్ చేయాల్సి ఉంటుంది" అంటూ పోలీసులకే ఎదురు వార్నింగ్ ఇచ్చారు. పైరసీ కారణంగా కేవలం 2024లోనే తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు ?3,700 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్లలో రహస్యంగా చిత్రీకరించడం, డిజిటల్ సర్వర్లను హ్యాక్ చేసి హెచ్‌డీ ప్రింట్లను దొంగిలించడం వంటి పద్ధతుల్లో ఈ ముఠాలు పనిచేస్తున్నాయని వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా వీరికి కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని, ఈ లావాదేవీలన్నీ క్రిప్టోకరెన్సీ రూపంలో జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు.

నిర్మాతలను బెదిరించిన పైరసీ సైట్లు ఇప్పుడు ఏకంగా పోలీసులకే సవాల్ విసురుతున్న నేపథ్యంలో, ఈ వ్యవహారాన్ని హైదరాబాద్ పోలీసులు ఎంత సీరియస్‌గా తీసుకుని ముందుకు వెళ్తారో వేచి చూడాలి.

# అల్లు అర్జున్ సినిమాలో సమంత?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో రోజుకో ఆసక్తికర వార్త ప్రచారంలోకి వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో హాట్ టాపిక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఓ కీలకమైన ప్రత్యేక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ సమంతను తీసుకునే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది.


విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కథను మలుపు తిప్పే ఒక స్పెషల్ రోల్ ఉందట. ఆ పాత్రకు సమంత అయితే సరిగ్గా సరిపోతుందని భావించిన మేకర్స్, ఇప్పటికే ఆమెను సంప్రదించి చర్చలు జరిపినట్లు చెబుతున్నారు. ఈ ప్రత్యేక పాత్ర కోసం సమంతకు దాదాపు రూ. 3 కోట్ల వరకు పారితోషికం ఆఫర్ చేసినట్లు కూడా గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సమంత కూడా సుముఖంగా ఉన్నారని, దాదాపుగా అంగీకరించినట్లేనని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది.'పుష్ప' సినిమాలో ఐటమ్ సాంగ్‌తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సమంత, ఆ తర్వాత నటిగా, నిర్మాతగా తన కెరీర్‌లో ముందుకు సాగుతున్నారు. ఆమెకున్న పాన్-ఇండియా క్రేజ్ దృష్ట్యా, అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఆమె ఉనికి ప్రాజెక్ట్‌కు మరింత బలాన్ని చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ ప్రచారమే నిజమైతే, ఈ క్రేజీ కాంబినేషన్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకడం ఖాయం.



# మెగాస్టార్ సరసన 'శశిరేఖ'.. ఆకట్టుకుంటున్న నయనతార లుక్

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నయనతార పాత్ర పేరుతో పాటు ఆమె ఫస్ట్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు.

ఈ చిత్రంలో నయనతార 'శశిరేఖ' అనే పాత్రలో కనిపించనున్నట్లు దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా ప్రకటించారు. పాత్రకు సంబంధించిన లుక్‌ను కూడా విడుదల చేయగా, అది ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, దసరా పండగ సందర్భంగా రేపు మరో సర్‌ప్రైజ్ కూడా రాబోతోందని అనిల్ రావిపూడి తన పోస్టులో పేర్కొన్నారు. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. పండగ రోజు రాబోయే ఆ కొత్త కబురు ఏమై ఉంటుందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తుండటం విశేషం. చిరంజీవి, వెంకటేశ్ వంటి అగ్ర తారలు కలిసి నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని గతంలోనే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# నాగార్జున పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు


**అనుమతి లేకుండా పేరు, వాయిస్ వాడొద్దని హైకోర్టు కఠిన ఆదేశాలు**

**ఏఐ, డీప్‌ఫేక్‌లతో దుర్వినియోగానికి పాల్పడితే చర్యలని హెచ్చరిక**



ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జునకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన వ్యక్తిగత హక్కులకు (పర్సనాలిటీ రైట్స్) రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం కీలక మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కృత్రిమ మేధ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీలను ఉపయోగించి తన పేరు, స్వరం, ఫొటోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకోవడాన్ని సవాల్ చేస్తూ నాగార్జున ఈ పిటిషన్ దాఖలు చేశారు.జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. నాగార్జున నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ఆయన పేరును గానీ, స్వరాన్ని గానీ ఎలాంటి వాణిజ్య ప్రకటనల కోసం ఉపయోగించరాదని కోర్టు స్పష్టం చేసింది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డీప్‌ఫేక్స్ వంటి టెక్నాలజీల ద్వారా నాగార్జున గుర్తింపును దుర్వినియోగం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో సెలబ్రిటీల హక్కుల పరిరక్షణకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా నిలుస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న ధనుశ్ 'తేరే ఇష్క్ మే' టీజర్



ప్రముఖ నటుడు ధనుశ్, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ కలయికలో వచ్చిన 'రాంజానా' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో 'తేరే ఇష్క్ మే' అనే మరో ఆసక్తికర చిత్రం రాబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.టీజర్‌ను బట్టి చూస్తే, ఇది ఒక తీవ్రమైన, భావోద్వేగభరితమైన ప్రేమకథ అని స్పష్టమవుతోంది. ముఖ్యంగా టీజర్‌లో ధనుశ్ చెప్పిన ఓ డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "నా తండ్రి దహన సంస్కారాల కోసం బనారస్ వెళ్లాను. అప్పుడే నీకోసం కాస్త గంగాజలం తీసుకురావాలనిపించింది. నువ్వు కొత్త జీవితం

# హీరోయిన్ డింపుల్ హయతిపై కేసు నమోదు

వివాదాలతో తరచూ వార్తల్లో నిలిచే సినీ నటి డింపుల్ హయతి, తాజాగా మరో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తన ఇంట్లో పనిచేస్తున్న సహాయకురాలికి జీతం ఇవ్వకుండా చిత్రహింసలకు గురిచేశారన్న ఫిర్యాదుపై ఆమె, ఆమె భర్తపై హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనతో ఆమె మరోసారి చర్చనీయాంశంగా మారారు.

వివరాల్లోకి వెళితే, డింపుల్ హయతి ఇంట్లో ఒడిస్సాకు చెందిన ఇద్దరు యువతులు కొంతకాలంగా పనిచేస్తున్నారు. అయితే, వారికి సరైన జీతం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. జీతం అడిగినందుకు తమను చిత్రహింసలు పెట్టడమే కాకుండా, ఉన్నపళంగా ఇంట్లోంచి బయటకు గెంటేశారని ఆరోపిస్తూ బాధితులు ఆమె నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు.



Published by goli sammi reddy, Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: pittala ravinder. RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com